Truth of News
PRGI Reg No: APTEL/26/A4782
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్




ఇటీవల జరిగిన లైవ్ టీవీ డిబేట్ లో మతం లేదా రాజకీయాలపై చర్చ లో హిందూ మత, రాజకీయ విశ్లేషకుడు రమణమూర్తి అయోధ్య రామాలయ నిధులపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన తన వాదనలో భాగంగా:"మీ రాజకీయాల కోసం సీతలేని రాముడుని తీసుకొస్తారా? " అని ప్రశ్నించారు.హిందూ మతాన్ని, దేవీదేవతలను రాజకీయాలకు వాడుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 358 | శనివారం 18 జూలై 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## ప్రధాని, సీఎంల తొలగింపు బిల్లుపై జేపీసీ వెనక్కి..!

**- ప్రతిపక్షాల అభ్యంతరంతో ముసాయిదా నివేదిక ఆమోదం వాయిదా**

**- ఈ అంశంపై మరింత చర్చ అవసరం : జేపీసీ చైర్‌పర్సన్ అపరాజితా సారంగి**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

తీవ్రమైన ఆరోపణలతో వరుసగా 30 రోజులు జైలులో ఉన్న ప్రధాని, కేంద్రమంత్రులు, సీఎంలను పదవి నుంచి తొలగించే బిల్లుపై నివేదిక ఆమోదాన్ని సంయుక్త పార్లమెంటరీ సంఘం (జేపీసీ) వాయిదా వేసింది. ఈ అంశంపై మరింత చర్చ అవసరమని కమిటీ సభ్యులు భావించినట్టు జేపీసీ చైర్‌పర్సన్ అపరాజితా సారంగి తెలిపారు. 130వ సవరణ బిల్లుపై ఏర్పాటైన జేపీసీ ఇటీవల సభ్యులకు పంపిణీ చేసిన ముసాయిదా నివేదికలో ఐదు సిఫారసులు చేసింది. శుక్రవారం

- మిగతా 2లో..

## పౌర మౌలిక సదుపాయాలే టార్గెట్

**- ఏడుగురు మృతి**

**- అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ ప్రతిదాడులు**



టెహ్రాన్- సూర్య వాస్తవం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. అమెరికా సేనలు ఇరాన్ సైనిక స్థావరాలపై వరుసగా ఆరో రోజు రాత్రి కూడా దాడులు కొనసాగించాయి. ఇరాన్ కూడా శుక్రవారం మధ్యప్రాచ్యంలోని అమెరికా స్థావరాలపై ప్రతి దాడులు చేసింది. తొలిసారిగా సిరియాపై ప్రత్యక్ష దాడికి దిగింది. ఇరాన్ సైనిక సామర్థ్యాలను మరింతగా దెబ్బతీసేందుకు ఖెష్మ్ దీవి, బందర్ అబ్బాస్‌తో పాటు కీలక నౌకాదళ, రివల్యూషనరీ గార్డుల కేంద్రాలపై దాడులు చేశామని అమెరికా సైన్యం తెలిపింది. 'ఫైటర్ జెట్లు, ఏరియల్ డ్రోన్లు, యుద్ధ నౌకలు అనేక ఇరాన్ సైనిక లక్ష్యాలపై దాడి చేశాయి. తీర గస్తీ స్థావరాలు, వైమానిక రక్షణ ప్రాంతాలు, సైనిక లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలు, సముద్రయాన సామర్థ్యాలను దెబ్బతీశాం' అని అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటనలో వివరించింది. ఓడరేవు నగరమైన ఛాబహార్ సమీపంలోని పసబందర్ ప్రాంతంపై అమెరికా జరిపిన దాడిలో ఓ పౌరుడు మరణించాడు. అమెరికా తాజా దాడులు

- మిగతా 2లో..



## బెంగాల్‌లో ఘోరం

**- కారు ను ఢీకొన్న రైలు**

**- నలుగురు చిన్నారులతో సహా ఐదుగురి మృతి**

**- మరో నలుగురికి తీవ్ర గాయాలు**

కోల్‌కతా - సూర్య వాస్తవం

పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో శుక్రవారం ఘోర ప్రమాదం సంభవించింది. పాఠశాల విద్యార్థులతో వెళుతున్న కారును రైలు ఢీకొట్టడంతో నలుగురు చిన్నారులతో సహా ఐదుగురు మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరి పరిస్థితి విషమంగా ఉంది. ముర్షిదాబాద్ జిల్లాలోని బెహ్రాంపూర్ ప్రాంతంలో ఉన్న కర్ణ సుబర్ణ రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో ఈ దారుణం

- మిగతా 2లో..



## అమృత్ పథకంలో మంగళగిరి స్టేషన్ ఆధునీకరణ

**వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ**

**దేశ సర్వతోముఖాభివృద్ధికి రైల్వేలు ఎంతో కీలకం: లోకేశ్**

మంగళగిరి - సూర్య వాస్తవం

దేశ సర్వతోముఖాభివృద్ధికి రైల్వేలు ఎంతో కీలకమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కనెక్టివిటీ పెరిగితేనే ప్రగతి సాధ్యమవుతుందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద సరికొత్త హంగులతో మంగళగిరి రైల్వేస్టేషన్‌ను పునర్‌వ్యవస్థీకరించారు. రూ.12.56 కోట్ల భారీ వ్యయంతో ఆధునికీకరణ చేశారు. శుక్రవారం ఈ స్టేషన్‌ను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ ఆర్థిక, సామాజిక ప్రగతిలో రైల్వేశాఖ కీలకపాత్ర పోషిస్తోంది. దేశాన్ని ఏకం చేసే ఏకైక అతిపెద్ద సంస్థ రైల్వే మాత్రమే. గతంలో రైల్వే వ్యవస్థలో తీవ్ర ఆలస్యాలు,

- మిగతా 2లో..

## జులై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**- రామ మందిర విరాళాల్లో దొంగతనాన్ని ప్రధాన ఆయుధంగా మార్చే కాంగ్రెస్ వ్యూహం!**

**- '10 జనపథ్'లోని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సిపిపి) అధ్యక్షురాలు సోనియా గాంధీ నివాసంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుల సమావేశం**



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

జూలై 20న ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో, రామ మందిర విరాళంలో అవకత వకల ఆరోపణలు, పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీ, విద్యా వ్యవస్థ 'వ్యవస్థాగత పతనం', ధరల పెరుగుదల, విదేశాంగ విధానం వంటి పలు అంశాలపై నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు కాంగ్రెస్ ఒక యుద్ధ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన, మంత్రులు ముఖ్య మంత్రుల తొలగింపునకు సంబంధించిన ప్రతిపాదిత రాజ్యాంగ సవరణ బిల్లులతో పాటు, ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టబోయే అనేక ఇతర బిల్లులను కూడా తాము గట్టిగా వ్యతిరేకిస్తామని ఆ పార్టీ ప్రకటించింది. '10 జనపథ్'లోని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సిపిపి) అధ్యక్షురాలు సోనియా గాంధీ నివాసంలో జరిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకుల సమావేశంలో ఈ వ్యూహాన్ని ఖరారు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.

- మిగతా 2లో..



## 20వరకు బతికే ఉంటా

**- ఆ రోజునే పార్లమెంట్ మార్చ్ చేపడదాం: పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్**

**- విషమిస్తోన్న ఆరోగ్యం 24 గంటల పర్యవేక్షణ**

**- కేరళం మాజీ సీఎం పినరయి విజయన్, ప్రముఖ క్రీడాకారిణి**

**- మను భాకర్ సహా పలువురి సంఘీభావం**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ, సీబీఎస్ఈలో అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 20 రోజులు పూర్తి చేసుకుంది. దీక్ష?తో ఆయన ఆరోగ్యం క్ష?ణిస్తోందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన 24 గంటల పర్యవేక్షణలో ఉన్నారు. దీక్ష ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు వాంగ్‌చుక్ 9.5 కిలోల బరువు తగ్గారు. మరోపక్క జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన ఆందోళన 27వ

- మిగతా 2లో..

## రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి

**- రుణ వితరణ కార్యక్రమంతో వ్యాపారవేత్తలుగా సామాన్యులు**

**- సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి నిర్మాలాసీతారామన్ సహకారం**

**- కూటమి వచ్చాక రుణాల రీ-షెడ్యూల్‌తో రూ.1538 కోట్లు ఆదా**

**- నరసరావుపేట రుణ వితరణ మేళాలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**- వివిధ వర్గాలకు రూ.3,216 కోట్లు పంపిణీ చేసిన సీఎం, కేంద్ర మంత్రి**




నరసరావుపేట - సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజల వద్దకే వెళ్లి రుణాలు అందించటం గర్వ కారణమని, బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలే కాదని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాము లన్నారు. రైతు భవిష్యత్తు మార్చడానికి, యువత కలలు నెరవేర్చడానికి, పారిశ్రామికవేత్తల లక్ష్యం నెరవేరడానికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనంతా సమస్యల సుడిగుండమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రానికి తిప్పలు తెచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాకే ఆ రుణాల్ని కేంద్ర సహకారంతో రీ -షెడ్యూలు చేసి రూ.1,538 కోట్లు ఆదా చేశామని అన్నారు. పలనాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి (క్రెడిట్ అవుట్ రీచ్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పలనాడు జిల్లాలో 1,03,246

- మిగతా 2లో..



## సుమారు 100 మంది ఇస్రో శాస్త్రవేత్తల రాజీనామా

**- వారిని కట్టడి చేసేందుకు అంతరిక్ష శాఖ చర్యలు!**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

భారతదేశంలోని వివిధ కేంద్రాలలో పనిచేస్తున్న ఇస్రోకు చెందిన దాదాపు 100 మంది ఉద్యోగులు రాజీనామా చేశారు లేదా సంస్థను విడిచిపెట్టారు. దీనికి ప్రతిస్పందనగా, 'గగన్‌యాన్' వంటి ముఖ్యమైన జాతీయ ప్రాజెక్టులపై పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల రాజీనామా మరియు స్వచ్ఛంద పదవీ విరమణకు సంబంధించిన నిబంధనలను కఠినతరం చేస్తూ అంతరిక్ష శాఖ ఒక ఉత్తర్వు జారీ చేసింది. అంతరిక్ష శాఖ సంయుక్త కార్యదర్శి (సిబ్బంది) ఎస్.ఆర్. రాజశేఖర్ సంతకంతో జూలై 14న జారీ చేసిన మెమోరాండంలో ఇలా పేర్కొన్నారు, "ఇటీవలి రోజుల్లో, ప్రతిష్టాత్మకమైన 'గగన్‌యాన్' మరియు ఇతర ముఖ్యమైన ప్రాజెక్టులపై పనిచేస్తున్న వారితో సహా, ఇస్రోలోని 'గ్రూప్ ఎ' శాస్త్రీయ/సాంకేతిక సిబ్బంది నుండి స్వచ్ఛంద పదవీ విరమణ మరియు రాజీనామాల కోసం పెద్ద సంఖ్యలో

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# బెంగాల్‌లో ఘోరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం జరిగింది. లెవెల్ క్రాసింగ్‌ను దాటేందుకు కారు ప్రయత్నిస్తుండగా రైలు దానిని బలంగా ఢీకొట్టింది. దీంతో ఇద్దరు చిన్నారులతో సహా ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, ముర్షిదాబాద్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు విద్యార్థులు మరణించారు. ఈ ప్రమాదంలో గాయపడిన కారు డ్రైవర్ కూడా ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. రైల్వే శాఖ నిర్లక్ష్యం, వ్యవస్థాగత వైఫల్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రత్యక్ష సాక్ష్యుల కథనం ప్రకారం 'క్రాసింగ్ వద్ద ఒక రైలు వెళ్ళిపోగా గేట్‌మెన్ గేట్లు తెరిచాడు. దీంతో కొన్ని కార్లు, జనం గేటు దాటడం మొదలుపెట్టారు, కానీ సరిగ్గా అదే సమయంలో మరో రైలు అతివేగంగా దూసుకొచ్చింది. వీరిని ఢీకొట్టింది'. ' షెడ్యూల్ ప్రకారం మరో రైలు ఉందని గేట్‌మెన్‌కు ఎందుకు తెలియలేదు?' అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాద సమయంలో కారులో ఎనిమిది మంది ఉన్నారు. వీరిలో నలుగురు మృతి చెందగా, మరో నలుగురు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. మృతి చెందిన మరొకర్ని స్థానిక వ్యక్తిగా గుర్తించారు. ఈ ప్రమాదంలో రైల్ గేట్‌మన్‌ను అరెస్టు చేశారు. మరోవైపు రైల్వేకు చెందిన 10 మంది సభ్యుల బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. అరెస్టు అయిన గేట్‌మ్యాన్ మద్యం సేవించాడో లేదో తెలుసుకోవడానికి వైద్య పరీక్ష కోసం తరలించారు. మృతుల కుటుంబానికి రూ.10 లక్షలు, గాయపడిన వారికి ప్రతి ఒక్కరికీ రూ.2.5 లక్షల చొప్పున పరిహారం అందచేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది.

# 20వరకు బతికే ఉంటా

(మొదటి పేజీ తరువాయి)

రోజుకు చేరుకుంది. అక్కడే నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి కూడా క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యే రోజు 20న పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తామని సీజేపీ చీఫ్, వాంగ్‌చుక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాంగ్‌చుక్ మాట్లాడుతూ "నేను ఈనెల 20 వరకు ఎలాగైనా బ్రతికి ఉంటా. మీ అందరితో కలిసి పార్లమెంటుకు కవాతు చేస్తా. ఒకవేళ జులై 20న మన కవాతు విజయవంతం కాకపోతే నేను దెయ్యంగా తిరిగి వస్తాను" అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లోనూ సోనమ్ వాంగ్‌చుక్ తన హాస్య చతురతను కోల్పోలేదు. వాంగ్‌చుక్‌కు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. శుక్రవారం సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు విజ్జూ కృష్ణన్, అశోక్ ధావలే, కేంద్ర కమిటీ సభ్యుడు విక్రమ్ సింగ్ , సీపీఐ(ఎం) ఎంపీ వి. శివదాసన్ సంఘీభావం తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఆందోళన వేదికైన క్రాంతి కార్నర్ వద్ద విద్యార్థులు, యువతను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రశ్నాపత్రాల లీకేజ్‌లపై స్పందించకపోవడం దారుణమన్నారు.

సోనమ్ వాంగ్‌చుక్‌కు కేరళం మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ సంఘీభావం తెలిపారు. "సోనమ్ వాంగ్‌చుక్ తన నిరవధిక నిరాహార దీక్షలో ఆరోగ్యం విషమించిందన్న వార్తలతో తీవ్ర ఆవేదనకు గురయ్యాను. న్యాయం కోసం పోరాడుతున్న ఒక పౌరుడు ప్రాణాలు కోల్పోయే అంచున ఉన్నప్పుడు ఏ ప్రభుత్వమూ ఉదాసీనంగా ఉండకూడదు. కేంద్ర ప్రభుత్వం తన మౌనాన్ని వీడి, అర్థవంతమైన చర్చలు జరపాలి. నీట్ పేపర్ లీక్ సంక్షోభం నేపథ్యంలో జాతీయ పరీక్షా విధానంలో సమగ్ర సంస్కరణలతో సహా జవాబుదారీతనం కోసం వస్తున్న న్యాయమైన డిమాండ్లకు స్పందించాలి. న్యాయం, జవాబుదారీతనం కోసం సోనమ్ వాంగ్‌చుక్, విద్యార్థులు చేస్తున్న పోరాటానికి అచంచలమైన సంఘీభావం తెలుపుతున్నాను" అని ఎక్స్‌లో పినరయి స్పందించారు. వాంగ్‌చుక్ దీక్ష, సీజేపీ ఆందోళనకు ?ప్రముఖ క్రీడాకారిణి మను భాకర్ మద్దతు ఇచ్చారు. ప్రముఖ హాస్యనటుడు మహీప్ సింగ్, ఛత్తీస్‌గఢ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు టి.ఎస్. సింగ్‌డియో, రాజస్తాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ సోనమ్ వాంగ్‌చుక్ కు, నిరసనకారులకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. హర్యానా మాజీ ఉప ముఖ్యమంత్రి దుష్యంత్ చౌతాలా, ఎన్‌సీపీ ఎంపీ సుప్రియా సులే, కాంగ్రెస్ నేత సీనియర్ నేత పవన్ ఖేర్, ముంతాజ్ పటేల్, యూపీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాజేంద్ర పాల్ గౌతమ్, యోగేంద్ర యాదవ్, 'వంచిత బహుజన అఘాడి' అధ్యక్షుడు ప్రకాశ్ అంబేద్కర్ సంఘీభావం తెలిపారు.?

# జులై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో వేణుగోపాల్, రాజ్యసభ చీఫ్ విప్ జైరాం రమేష్, పి.చిదంబరం, కె.సురేష్, నసీర్ హుస్సేన్, మాణికం ఠాగూర్, కుమారి సెల్జా, తారిఖ్ అన్వర్, శశి థరూర్, మనీష్ తివారీ తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం 'శ' నంబర్‌పై పోస్ట్ చేసిన ఖర్గే, ఈ సమావేశాల్లో పార్టీ లేవనెత్తాలనుకుంటున్న అంశాలను వివరించారు. వర్షాకాల సమావేశాల్లో అనేక కుంభకోణాలు, అవినీతి ఆరోపణలు, ధరల పెంపు, సుమారు 3.5 కోట్ల వాహనాల యజమానులపై ఇథనాల్ బ్లెండ్ సుంకాన్ని పెంచే కుట్ర, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కులపై కొనసాగుతున్న అఘాయిత్యాలు, ఇంకా అనేక ఇతర అంశాలను లేవనెత్తుతామని ఖర్గే తెలిపారు. సమావేశం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఆరంభంలో మూడింట రెండు వంతుల మెజారిటీని సాధించడంలో విఫలమైన తర్వాత, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం తిరిగి ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతోందని తమ పార్టీకి తెలిసిందని అన్నారు. కేంద్ర హోం మంత్రి (అమిత్ షా) నియోజకవర్గాల పునర్విభజన బిల్లును తిరిగి ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని మాకు సమాచారం ఉంది. ఏప్రిల్ 17న, ప్రభుత్వం మూడింట రెండు వంతుల మెజారిటీని పొందడంలో విఫలమై పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పుడు అదే బిల్లును తిరిగి ప్రవేశపెట్టాలని చూస్తోంది. తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో 30 రోజుల పాటు కస్టడీలో (అరెస్టులో) ఉన్న మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన మరో రాజ్యాంగ సవరణ బిల్లుపై కూడా సమావేశంలో చర్చించినట్లు ఆయన తెలిపారు.

# అమృత్ పథకంలో మంగళగిరి స్టేషన్ ఆధునీకరణ

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా లోపాలు ఉండేవి. కానీ నేడు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో 'కవచ్' ఆటోమేటిక్ ప్రొటెక్షన్ వంటి అత్యాధునిక సిస్టమ్స్‌తో దేశంలో అపూర్వమైన రైల్వే విప్లవం నడుస్తోంది. మంగళగిరి నియోజకవర్గానికి రైల్వే పరంగా మరింత ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ మరిన్ని రైళ్లు ఆగేలా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ చూపాలని కోరుతున్నా. మంగళగిరిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక పథకం తీసుకురావాల్సిన అవసరముంది. ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే కలిసికట్టుగా పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించడానికి నేడు మంగళగిరి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు చూడాలని సీఎం చంద్రబాబే స్వయంగా కుప్పం నేతలకు చెప్పారు. రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. దీనికోసం రైల్వే, రోడ్డు, ఎయిర్ లైన్ రవాణా వ్యవస్థల అనుసంధానం ఎంతో అవసరం. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, సాంకేతికంగా వేగంగా అభివృద్ధి చేస్తున్నాం. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాల వైపు చూడాల్సిన అవసరం లేకుండా చేస్తాం' అని లోకేశ్ అన్నారు.

# పౌర మౌలిక సదుపాయాలే టార్గెట్

(మొదటి పేజీ తరువాయి)

పౌర మౌలిక సదుపాయాలే లక్ష్యంగా సాగాయి. ఐదు బ్రిడ్జిలు, బందర్ ఖమిర్‌లోని రైల్వే స్టేషన్, ఇరాన్‌షెహర్ విమానాశ్రయంపై దాడులు జరిగాయని ఇరాన్ మీడియా చెప్పింది. బందర్ ఖమిర్‌లోని బ్రిడ్జిలపై జరిగిన దాడులలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. అమెరికాకు చావు దెబ్బఇరాన్ సైనికుల మరణాలకు ప్రత్యక్ష ప్రతీకారంగా సిరియాలోని ఒక అమెరికా కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని ఆకస్మిక సైనిక దాడి చేసినట్టు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. "పిల్లలను చంపే అమెరికా సైన్యం దుర్మార్గపు చర్యలకు ప్రతిస్పందనగా, ఐఆర్‌జీసీ ఏరోస్పేస్ ఫోర్స్ యోధులు 'ఆపరేషన్ నస్ర-2' 11వ దశను ప్రారంభించారు. 'యా అబా అబ్దిల్లా అల్-హుస్సేన్' అనే పవిత్ర నినాదంతో పనిచేస్తూ, ఇరాన్‌షహర్‌లోని బంపూర్‌లో అణచివేతకు గురై అమరులైన సైనికులకు ఈ మిషన్‌ను అంకితం చేస్తూ, మా దళాలు సిరియాలోని అల్-తాన్ఫ్ ప్రాంతంలో ఉన్న శత్రువు ప్రత్యేక కార్యకలాపాల కమాండ్ సెంటర్‌పై ఆకస్మిక దాడి చేశాయి." అని తెలిపింది. ఈ ప్రకటన ప్రకారం, ఇరాన్‌షహర్‌లో ముందు రోజు రాత్రి మరణించిన సైనికులకు ప్రతీకారంగా జరిపిన ఈ దాడిలో ఒక రాడార్ వ్యవస్థను , అనేక ప్రత్యేక కార్యకలాపాల హెలికాప్టర్లను విజయవంతంగా ధ్వంసం చేయడంతో పాటు, అమెరికా బలగాలకు భారీ ప్రాణనష్టం వాటిల్లింది. ప్రాంతీయ ఇంధన కారిడార్ల విషయంలో ఐఆర్‌జీసీ ఒక గట్టి హెచ్చరిక జారీ చేస్తూ, "హార్ముజ్ జలసంధిపై పూర్తి నియంత్రణ మన ధైర్యవంతులైన యోధుల చేతుల్లోనే పటిష్టంగా ఉంది. అమెరికా దురాక్రమణ కొనసాగినంత కాలం, ఈ ప్రాంతం నుంచి ఒక్క చుక్క చమురు లేదా గ్యాస్ కూడా ఎగుమతి చేయబడదు" అని పేర్కొంది. హార్ముజ్‌లో నిలిచిపోయిన నౌకల రవాణా మధ్యప్రాచ్యం లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో హార్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలు దాదాపుగా నిలిచిపోయాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ పరిణామం ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. జలసంధిని ఇరాన్ మూసివేయగా, ఇరాన్ ఓడరేవులను అమెరికా దిగ్బంధిస్తున్న సంగతి తెలిసిందే.

# ప్రధాని, సీఎంల తొలగింపు బిల్లుపై జేపీసీ వెనక్కి..!

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కో సిఫా రసుపై కమిటీ విడివిడిగా ఓటింగ్ నిర్వహించిన సమయంలో మరిన్ని సంప్రదిం పులు, సభ్యుల మధ్య చర్చ అవసరమని నిర్ణయించారు. ముసాయిదా నివేదిక ఆమోదాన్ని వాయిదా వేయాలని నిర్ణయించడంతో మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎన్సీపీ శరద్ పవార్, పార్టీ ఎంపీ సుప్రియా సూలే తాము సమర్పించిన అసమ్మతి లేఖలను వెనక్కి తీసుకున్నారు. సంబంధిత వర్గాలతో మరిన్ని సంప్రదిం పులు అవసరమని సంయుక్త పార్లమెంటరీ సంఘం ఏకగ్రీవంగా అభిప్రాయపడిందని సారంగి చెప్పారు.

అవినీతిని అరికట్టడానికి, రాజకీయాల నేర మయీకరణను నివారిం చడానికి ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింద ని తెలిపారు. "ప్రస్తుతానికి దీనిని పెండిం గ్‌లో ఉంచాం. మొత్తం 27 రాజకీయ పార్టీలకు రెండు లేఖలు రాశాము. అందులో ఒకటి 2026 మే 13న, మరొకటి 2026 జూన్ 30న రాశాం. అయితే ఐదు పార్టీలు తమ సూచనలను పంపినప్పటికీ, ఇందులో భాగస్వాములు కావడానికి నిరాకరించాయి. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వం భావించింది. కాబట్టి ఇతర పార్టీల సభ్యులతో మేము చర్చలు జరిపాం. ఈ బిల్లు దేశంపై సుదూర ప్రభావాలను చూపుతుందనే విషయంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ప్రభుత్వ ఉద్దేశం సరైనదేనని అందరూ అంగీకరించినప్పటికీ, ఈ ప్రతి పాదనపై మరింత చర్చ, పరిశీలన అవసర మని భావించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీలతో కూడా చర్చలు కొనసాగు తున్నాయి" అని అపరాజిత సారంగి తెలిపారు.

**గతేడాదే లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన హోంమంత్రి**

గత ఏడాది ఆగస్టులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అనంతరం, ప్రతిపక్షాల నుంచి తీవ్ర నిరసనలు వెల్లువెత్తడంతో దీనిపై సమగ్ర పరిశీలన నిమిత్తం అపరాజితా సారంగీ నేతృత్వంలో జేపీసీని నియమిం చారు. తమ అభ్యంతరాలను అధికారపక్షం సులభంగా బేఖాతరు చేస్తుందని పేర్కొంటూ కాంగ్రెస్ సహా విపక్ష ఇండియా బ్లాక్ సభ్యులంతా జేపీసీని బహిష్కరించారు. అంతేకాక తమ ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు ఈ బిల్లును ఉపయోగించే అవకాశం ఉందని ఆరోపిం చారు. అనంతరం ఈ ముసాయిదా బిల్లును పార్లమెంటు సంయుక్త కమిటీకి పంపారు.

**నిర్బంధంలో ఉంటే సస్పెండ్ చేయాలి :**

**కమిటీ సిఫారసు**

మరోవైపు ముసాయిదా నివేదికలో జేపీసీ కీలక సూచనలు చేసింది. తీవ్రమైన నేరారోపణలపై ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉంటే శాశ్వతంగా తొలగించకుండా సస్పెండ్ చేయాలని కమిటీ సిఫారసు చేసింది. అలాంటి వ్యక్తులు నిర్దోషులుగా విడుదలైనా లేదా నిర్దిష్ట కాలంలోగా విచారణ ముందుకు సాగకపోయినా, నిర్ణయాన్ని స్వయంచాలకంగా రద్దు చేసే నిబంధనను కూడా ఇది ప్రతిపాదించింది. గత ఆగస్టులో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రకారం, ప్రధానమంత్రి, మంత్రులు లేదా ముఖ్యమంత్రులు స్వచ్ఛందంగా పదవి నుంచి వైదొలగకపోతే, వారిని నిర్బంధించిన 31వ రోజున స్వయంచాలకంగా తొలగించవచ్చు. సన్‌సెట్ లేదా ఆటోమేటిక్ రివర్సల్ క్లాజ్‌ను ప్రవేశపెట్టాలని ప్రతిపాదిస్తూ, మంత్రి నిర్దోషిగా విడుదలైనా లేదా నిర్దిష్ట కాలంలోగా విచారణ ముందుకు సాగకపోయినా సస్పెన్షన్ స్వయంచాలకంగా ముగిసిపోవాలని అది పేర్కొంది. కాగా, పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లుపై చర్చలు చేపట్టే అవకాశాలున్నాయి.

# రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి



(మొదటి పేజీ తరువాయి)

మంది లబ్ధిదారులకు రూ.3,216 ఖకోట్ల రుణాలను అందజేశారు. ఇందులో భాగంగా 15 వేల మంది డ్వాక్రా మహిళలకు,13,355 మంది పారిశ్రామిక వేత్తలకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలి. పలనాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నాం. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యం. మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా ప్రయోజనాలు చేకూరతాయి. రెండేళ్ల క్రితం రాష్ట్రం అంతా సమస్యల సుడిగుండంలో ఉంది. ఏపీలో ఆర్థిక విధ్వంసం చేశారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయి. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్ట్రానికి వస్తుంది. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు కేంద్రం రూ.40 వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుంది.ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తాం." అని సీఎం వివరించారు.

"మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారు. 10 లక్షల డ్వాక్రా సంఘాలు రూ.29 వేల కోట్ల పొదుపుతో దేశంలోనే మేటిగా నిలిచాయి. రుణాల రీ పేమెంట్ లో 99.5 శాతంతో డ్వాక్రా మహిళలు అగ్రస్థానంలో ఉన్నారు. వారందరినీ మహిళా వ్యాపారవేత్తలుగా మార్చేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. బ్యాంకింగ్ లో నిర్మలా సీతా రామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారు. నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది బ్యాంకు ఖాతాలు, జీఎస్టీ శ్లాబ్ లను కుదించి పారదర్శక విధానం తెచ్చారు. వికసిత్ భారత్ 2047కు అనుగుణంగా చాలా సంస్కరణలు కేంద్ర మంత్రి నిర్మల తీసుకొచ్చారు. ఈ తరహా క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమాల్ని 6 జిల్లాల్లో నిర్వహించేందుకు తక్షణమే అంగీకరించారు. త్వరలోనే 3 నెలలకు ఒకటి చొప్పున ఈ తరహా కార్యక్రమాలు చేపడతాం." అని ముఖ్యమంత్రి అన్నారు

దేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్‌పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ.. ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చి రుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మెగా రుణమేళాలో భాగంగా లబ్దిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేతయూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్‌ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించారు. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీ (ఆఅఅః) కి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు అందించారు. అలాగే విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను పంపిణీ చేశారు. పర్యాటక శాఖకు గ్రామీణ బ్యాంక్ తరపున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించారు. వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, స్థానిక ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం రామకృష్ణ, పలువురు ఎమ్మెల్యేలు, బ్యాంక్ అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సభకు ముందు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు

# సుమారు 100 మంది ఇస్రో శాస్త్రవేత్తల రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థనలు వస్తున్నాయి; ఇది జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టుల అమలుపై తీవ్ర ప్రభావం చూపుతోంది."'గగన్‌యాన్' లేదా ఇతర ప్రధాన ప్రాజెక్టులపై పనిచేస్తున్న 'గ్రూప్ ఎ' శాస్త్రీయ, సాంకేతిక సిబ్బంది నుండి, అవి పూర్తయ్యే వరకు స్వచ్ఛంద పదవీ విరమణ లేదా రాజీనామాల కోసం వచ్చే ఎలాంటి అభ్యర్థనలను స్వీకరించవద్దని, ఈ విషయాన్ని పరిశీలించాలని ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, యూనిట్ అధిపతులకు ఒక రిమైండర్ పంపబడింది. "గగన్‌యాన్,ఇతర ప్రధాన మిషన్లు లేదా ప్రాజెక్టులతో సంబంధం ఉన్న శాస్త్రీయ, సాంకేతిక సిబ్బంది స్వచ్ఛంద పదవీ విరమణ,రాజీనామా అభ్యర్థనలను ఈ సమయంలో స్వీకరించకూడదని నిర్ణయించబడింది," అని అది పేర్కొంది. శాస్త్రీయ సాంకేతిక సిబ్బంది (శాస్త్రవేత్తలు/ఇంజనీర్లు-ఎస్జీ ర్యాంక్ మరియు అంతకంటే తక్కువ స్థాయి వారితో సహా) నుండి స్వచ్ఛంద పదవీ విరమణ మరియు రాజీనామాల కోసం వచ్చే అభ్యర్థనలను, తుది నిర్ణయం కోసం సంబంధిత కేంద్రాలు లేదా యూనిట్ల అధిపతుల నుండి స్పష్టమైన సిఫార్సులతో అంతరిక్ష శాఖకు (ఐశీా) పంపవచ్చని తెలియజేయబడింది. ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్, సిబ్బంది నిష్క్రమణను అంగీకరిస్తూనే, కొనసాగుతున్న కార్యక్రమాలపై దాని ప్రభావం గురించి ఉన్న ఆందోళనలను తగ్గించేందుకు ప్రయత్నించారు. "అవును, చాలా మంది సంస్థను విడిచి వెళ్తున్నారు; ఇది ప్రతి సంస్థలో జరిగే ఒక సహజ ప్రక్రియ. మా చర్య కేవలం ఉద్యోగులను నిలుపుకోవడానికే కాదు, ముఖ్యమైన ప్రాజెక్టులకు అంతరాయం కలగకుండా చూసుకోవడం కోసం కూడా. ఒకరు వెళ్ళిపోతే, వారి స్థానంలో మరొకరు బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ విషయంపై మేము తగిన చర్యలు తీసుకుంటున్నాము," అని ఆయన చెప్పినట్లు 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా' నివేదించింది.

# సంపాదకీయం



## ఇస్రోలో ఏం జరుగుతోంది

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఐఎస్ఆర్వో) ఇటీవలి నెలల్లో తన అనుభవజ్ఞులైన సైంటిస్టులను కోల్పోతోంది. ఈ పరిణామం దేశంలోని అత్యంత ముఖ్యమైన అంతరిక్ష కార్యక్రమాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనిని అడ్డుకోవడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్(డీవోఎస్) తక్షణ చర్యలు తీసుకుంటోంది.కొన్ని నెలలుగా ఐఎస్ఆర్వో నుంచి 100 నుంచి 120 మంది సైంటిస్టులు రాజీనామా చేశారు. ఇందులో అనుభవం, నైపుణ్యం ఉన్న వారు కూడా ఉన్నారు. వంద మందికిపైగా సైంటిస్టులు ఇస్రోను వీడడం మామూలు విషయం కాదు. సంస్థలో ప్రతీ సైంటిస్టు పని అనుభవం, జ్ఞానం అనేది సంస్థకు ఒక ఆస్తి. వంద మందికిపైగా సంస్థను వీడడం మిషన్ల నాణ్యత, టైమ్‌లైన్లపై నేరుగా ప్రభావం చూపుతుంది.భారతదేశం మానవ సహిత అంతరిక్ష యాత్ర (గగన్‌యాన్)వంటి చారిత్రాత్మక మిషన్లను చేపట్టింది. ఇలాంటి ప్రాజెక్టులలో పనిచేసే సైంటిస్టులు రాజీనామా లేదా వాలంటరీ రిటైర్‌మెంట్ కోరినప్పుడు, వాటిని వెంటనే ఆమోదించవద్దని ఇస్రో కేంద్రాలకు డీవోఎస్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. బదులుగా, అలాంటి అభ్యర్థనలను డీవోఎస్‌కు పంపి, అక్కడి నుంచి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఇది సాధారణ ఆదేశం కాదు. కీలక మిషన్లలో పనిచేసే నిపుణులను త్వరగా కోల్పోకుండా రక్షించేందుకు తీసుకున్న జాగ్రత్త చర్య.డీవోఎస్ జోక్యం చేసుకోవడం రెండు విషయాలను స్పష్టం చేస్తోంది. ఒకటి ఇస్రోలోని అనుభవజ్ఞులైన సైంటిస్టులను నిలుపుకోవడం ఎంత ముఖ్యమో అర్థం చేసుకుంది. రెండోది సంస్థలోని మానవ వనరుల నిర్వహణను కేంద్రీకృతం చేయాలనుకుంటోంది. ప్రతి రాజీనామా అభ్యర్థనను వ్యక్తిగతంగా పరిశీలించి, సంస్థకు అవసరమైన నైపుణ్యాలను కాపాడుకోవాలన్నది ఈ ఆదేశాల ముఖ్య ఉద్దేశం. ఇది సంస్థలోని పని వాతావరణం, పరిహారం, కెరీర్ అవకాశాల వంటి అంశాలపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.ఇస్రో వంటి సంస్థలో సైంటిస్టుల రాజీనామాలు కేవలం వ్యక్తిగత నిర్ణయాలు మాత్రమే కావు. అవి సంస్థలోని నిర్వహణ, ప్రోత్సాహకాలు, బాహ్య అవకాశాలు వంటి విస్తృత కారణాలను ప్రతిబింబిస్తాయి. అనుభవజ్ఞులైన వారు బయటకు వెళ్లడం వల్ల కొత్తగా వచ్చే వారికి ఆ జ్ఞానాన్ని బదిలీ చేయడం కష్టమవుతుంది. పని ఒత్తిడి తగ్గించడం, మెరుగైన పరిహారం, కెరీర్ వృద్ధి అవకాశాలు, ప్రైవేట్ రంగంతో పోటీపడే విధంగా విధానాలు రూపొందించడం వంటివి ఆలోచించాల్సిన అవసరం ఉంది.ఇస్రో భారతదేశ అంతరిక్ష లక్ష్యాలకు మూలస్తంభం. దాని విజయం సైంటిస్టుల ప్రతిభ, అంకితభావంపై ఆధారపడి ఉంది. డీవోఎస్ ఇచ్చిన ఆదేశాలు ఈ ప్రతిభను రక్షించడానికి తీసుకున్న ముందస్తు చర్యగా కనిపిస్తున్నాయి. అయితే, ఇది కేవలం ఆదేశాలతో మాత్రమే సాధ్యం కాదు. సంస్థలోని వాతావరణం, అవకాశాలను మెరుగుపరచడం ద్వారానే దీర్ఘకాలికంగా ప్రతిభావంతులను నిలుపుకోవచ్చు.ఇస్రో మెమో గురించి అడిగిన ప్రశ్నకు సింగ్ సమాధానమిస్తూ.. అది కేవలం పరిపాలనా కారణాలతోనే జరిగిందని చెప్పారు. “లేదు, అది ఎందుకంటే... మరింత పరిణతి చెందిన స్థాయిలో నిర్ణయం తీసుకునేందుకు వీలుగా పరిపాలనా కారణాల వల్ల అలా చేశాం” అని కేంద్ర మంత్రి అన్నారు. ఇస్రోలో చాలా మంది ఉద్యోగులు ఉన్నారని, కొందరు వెళ్లిపోతుంటే మరికొందరు కొత్తగా చేరుతుంటారని ఆయన అన్నారు. “చాలా మంది వెళ్లారు, చాలా మంది వచ్చారు” అని చెబుతూ ఈ విషయంలో ఎలాంటి వివాదం లేదని ఆయన స్పష్టం చేశారు. కూడంకుళం అణు విద్యుత్ కేంద్రంలో ఏమీ జరగనప్పుడు సమీక్షించాల్సిన అవసరం ఏముందని మంత్రి ప్రశ్నించారు.ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్ సోమనాథ్ చెన్నైకు చెందిన ప్రైవేట్ అంతరిక్ష సంస్థ అగ్నికుల్ కాస్మోస్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అబ్జర్వర్‌గా చేరారు. జనవరి 2025 వరకు ఇస్రో ఛైర్మన్‌గా కొనసాగిన కాలంలోనే జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 విజయవంతంగా ల్యాండింగ్, భారత్ తొలిసారిగా సూర్యుడిపై అధ్యయనం కోసం ప్రయోగించిన ఆదిత్య- ఎల్1 వంటి పలు చారిత్రాత్మక మిషన్లు చేపట్టారు.ఇక, భారత భవిష్యత్తు అంతరిక్ష మిషన్లపై అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి బదులిస్తూ.. గతంలో ఇస్రో మాజీ చీఫ్ సోమనాథ్ వ్యాఖ్యలను గుర్తుచేశారు. “దాదాపు పదేళ్ల కిందట జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంతరిక్షంలోకి ఒక మనిషిని పంపడం సులభమే కానీ, తిరిగి సురక్షితంగా తీసుకురావడం కూడా అంతే కష్టంతో కూడుకున్న పని అని చెప్పారు.. ఆ విధంగానే క్రూ మాడ్యూల్ ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పుడు సోమనాథ్ ఆ పదవిలో లేనంత మాత్రాన గగన్‌యాన్ మిషన్ ఆగిపోయిందని అర్థం కాదు. అలా జరగదు కూడా. పైగా ఇస్రోలో పనులు నిరంతరాయంగా సాగుతాయి. పదవీవిరమణ చేసినవారు, మాజీ శాస్త్రవేత్తలు ఈ ప్రాజెక్టులలో భాగస్వాములుగా కొనసాగుతారు. అక్కడ పని సంస్కృతి చాలా భిన్నంగా ఉంటుంది” అని జితేంద్ర సింగ్ అన్నారు.యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ , విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ వంటి ఇస్రో కేంద్రాలకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ సోమవారం జారీ చేసిన అంతర్గత మెమోలో కీలక ఆదేశాలు ఇచ్చింది. ప్రతిష్టాత్మక మానవ సహిత అంతరిక్ష యాత్ర ‘గగన్‌యాన్’, ఇతర ముఖ్యమైన మిషన్లతో ముడిపడి ఉన్న గ్రూప్ ‘ఎ’ సైంటిఫిక్, టెక్నికల్ సిబ్బంది రాజీనామాలను లేదా స్వచ్ఛంద పదవీ విరమణ అభ్యర్థనలను సాధారణ పద్ధతిలో ఆమోదించవద్దని ఆదేశించింది.

### రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు

# పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### రైతులకు అండగా ఎరువుల గోడౌన్ ప్రారంభించిన పుత్తా నరసింహారెడ్డి



**చెన్నూరు- సూర్య వాస్తవం**

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు అందించాలనే లక్ష్యంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు పంపిణీ చేసేందుకు ఎరువుల గోడౌన్‌ను ప్రారంభించినట్లు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన చెన్నూరులో ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ముండ్ల శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో రైతులకు విత్తనాలు, ఎరువుల సమస్యలు తలెత్తకుండా మండల స్థాయిలో రైతులకు అన్ని విరాలైనటువంటి ఎరువులు, విత్తనాలు అందించబడతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఎక్కడికక్కడ స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేసి రైతులకు అందించడం జరుగుతుందన్నారు. రైతులు అందరూ కూడా తమ తమ భూమి పాస్ పుస్తకాల జిరాక్స్, ఆధార్ కార్డు వ్యవసాయ అధికారులకు చూపించి తగినటువంటి ఎరువులను తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన సంబంధిత శాఖ అధికారులు, మండల నాయకులతో కలసి గోడౌన్‌ను ప్రారంభించి రైతులకు ఎరువులను అందజేశారు. వ్యవసాయ పనులు వేగంగా సాగుతున్న ఈ సమయంలో రైతులు ఎరువుల కోసం



ఇబ్బందులు పడకుండా, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.రైతులు వ్యవసాయానికి అవసరమైన ఎరువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, సహకార సంఘం ద్వారా గ్రామీణ ప్రాంతాల రైతులకు సులభంగా అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు కార్యక్రమంలో పాల్గొన్న వారు అన్నారు. ఎరువుల కొరత, అధిక ధరలు, ఆలస్యం వంటి సమస్యలు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగించకుండా ముందస్తు ప్రణాళికతో సరఫరా ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. రైతు సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు ఇతర వ్యవసాయ అవసరాలు సకాలంలో అందేలా సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘం ప్రతినిధులు, మండల నాయకులు, రైతు నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, ఇందిరెడ్డి శివారెడ్డి, తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న) మైనార్టీ నాయకులు షబ్బీర్, గౌస్, రామన శ్రీలక్ష్మి, భరత్, కుంచం రామకృష్ణారెడ్డి, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, అల్లాడు రాజారెడ్డి, మణికంఠ, రాంప్రసాద్, టిడిపి నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిజె సౌండ్ నిర్వహకులు తప్పకుండా పోలీస్ వారి ఆంక్షలు పాటించాలి

**- లేకుంటే చర్యలు తప్పవు**
**- డీఎస్పీ కృష్ణమోహన్**

**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం**

డిజె సౌండ్ సిస్టం నిర్వహకులు తప్పని సరిగా పోలీసు వారి నిబంధనలు పాటించాలని నిభందనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రాయచోటి డియస్పి కృష్ణ మోహన్ హేచ్చరించారు. రాయచోటి లో అన్నమయ జిల్లా జిల్లా డిజె సౌండ్ సిస్టం అసోషియేషన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ అనుమతులతో డిజె సౌండ్ సిస్టం నిర్వహించాలని వాటి సౌండ్ పోలీసులు అనుమతించిన వరకే ఉపయోగించాలని సౌండ్ పెంచిన, రికార్డింగ్ నిర్వహించిన చర్యల తతప్పవని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా డిజె సౌండ్ సిస్టం ఏడాది కాలంలో చేసిన సేవలను కోనియాడారు. ఈ సంఘం ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోని పోలీసుల నిబంధనలు అమలు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ సంఘాలు ఏర్పాటు చేసుకోని సంఘటితం అయితేనే సమా జంలో తగిన గుర్తింపు లభిస్తుంద ని సూచించారు. ఈ కార్య క్రమానికి మరో ముఖ్యఅతిథిగా టిడిపి జిల్లా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. డిజె సౌండ్ సిస్టం సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలు ఏర్పడినప్పుడు తన సహకారం ఎప్పుడు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేశారు. దాతలకు డియస్పి కృష్ణమొహన్, టిడిపి నేత సుగవాసి ప్రసాద్ బాబు చేతుల మీదుగా ప్రశంసపత్రాలు అందజేశారు. డియస్పి, టిడిపి నేతను సంఘం నిర్వహకులు సన్మానించారు.



# వరి రైతులకు భరోసా..

**- పంట బీమా నమోదుకు ఆగస్టు 15 వరకు అవకాశం**
**- ఎకరాకు రూ.42 వేల బీమా రక్షణ.. కేవలం రూ.168 ప్రీమియంతో భద్రత**
**- పంట రుణం తీసుకున్నా.. తీసుకోకపోయినా బీమా నమోదు తప్పనిసరి : మండల వ్యవసాయాధికారి చి. విజయభారతి**

**పెళ్లకూరు -సూర్య వాస్తవం :** పెళ్లకూరు మండలం లోని వరి రైతులు తప్పనిసరిగా ప్రధానమంత్రి పంట బీమా పథకం (పీఎం ఎఫ్ బివై) కింద తమ పంటలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి చి. విజయభారతి విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వైపరీత్యాలు, అనుకోని పరిస్థితుల వల్ల పంట నష్టపోయిన సందర్భాల్లో రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం పెళ్లకూరు మండలంలో సుమారు 6,700 ఎకరాల్లో వరి సాగు జరుగుతోందని తెలిపారు. ఈ పంట ప్రస్తుతం పిలకల దశ నుంచి వెన్ను తీయు దశలో ఉండటంతో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూనే పంట బీమా నమోదు కూడా పూర్తి చేసుకోవాలని కోరారు.ఈ ఖరీఫ్ సీజన్‌కు తిరుపతి జిల్లా దిగుబడి ఆధారిత పంట బీమా పథకం కింద వరి పంటను ఎంపిక చేసినట్లు తెలిపారు. వరి పంటకు గ్రామాన్నే బీమా యూనిట్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు.వరి పంటకు ఎకరాకు రూ.42,000 బీమా మొత్తం నిర్ణయించగా, రైతు చెల్లించాల్సిన ప్రీమియం కేవలం రూ.168 మాత్రమే అని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు.పంట బీమా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవడానికి చివరి తేదీ ఆగస్టు 15, 2026 అని తెలిపారు. జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ద్వారా ఈ బీమా



అమలవుతోందని చెప్పారు.సర్వీస్ బ్యాంకుల ద్వారా నగదు పంట రుణం (క్యాష్ క్రాప్ లోన్) తీసుకున్న రైతులు సంబంధిత బ్యాంకులోనే బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. పంట రుణం తీసుకోని రైతులు తమకు సమీపంలోని సీఎస్సీ (కామన్ సర్వీస్ సెంటర్) కేంద్రంలో ప్రీమియం చెల్లించి తప్పనిసరిగా పంట బీమా నమోదు చేసుకోవాలని కోరారు.పంట నష్టం సంభవించిన పరిస్థితుల్లో అర్హత మేరకు ఎకరాకు రూ.42 వేల వరకు బీమా రక్షణ లభిస్తుందని మండల వ్యవసాయాధికారి చి. విజయభారతి తెలిపారు. రైతులందరూ చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే బీమా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



## 29న శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు

**- ప్రఖ్యాతి చెందిన శ్రీదేవి కూచిపూడి గొప్ప కళాక్షేత్రం వారి బాలికలచే ప్రదర్శన**

**పామిడి- సూర్య వాస్తవం :**మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని పెన్నానది నడిబొడ్డున వెలసిన శ్రీషిరిడి సాయిబాబా దేవాలయం ఆవరణములో 29 బుధవారం గురుపౌర్ణమి మహోత్సవము సందర్భంగా రాత్రి 7 గంటలకు ప్రఖ్యాతి చెందిన అనంతపురం శ్రీదేవి కూచిపూడి కళాక్షేత్రం వారి బాలికలచే భారత సంప్రదాయమైన ఆధ్యాత్మిక శాస్త్రీయసాంస్కృతిక కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించబడుచున్నవని ఆ దేవాలయ పీఠాధిపతి సనారి వీరయ్యస్వామి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోజున వేకువ జామున5 గంటల నుండి వేద పండితులచే అభిషేకములు అర్చనలు సరళీ పూజలు నిర్వహించబడునని, 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు దాదాపు 3,000 మందికి అన్నదాన కార్యక్రమం జరుపుతున్నట్లుగా ఆయన తెలిపారు, తదుపరి గొప్ప నటీనటులచే ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శనములు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.కావున యావన్మంది భక్తాదులు పాల్గొని కార్యక్రమాలన్నీ భక్తిశ్రద్ధలతో నిష్ఠాగరిష్టులై తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీషిరిడి సాయిబాబా కృపకు పాత్రులు కావలసినదిగా ఆయన కోరారు.

## వైసీపీ నాయకులు, కార్యకర్తల అనుసంధాన వేదికే 'జగన్ 2.0 సూపర్ యాప్'

- జగన్ 2.0 సూపర్ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకోండి...
- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి...
- పార్టీ శ్రేణులతో కలసి 'జగన్ 2.0 సూపర్ యాప్' ను ఆవిష్కరణ..




**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** వైసీపీ నాయకత్వానికి, కార్యకర్తలకు మధ్య అనుసంధాన వేదికనే "జగన్ 2.0 సూపర్ యాప్" అని అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శు క్రవారం అనంతపురము లోని హెచ్ ఎల్ సి కాలనీలో ఉన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు జగన్ 2.0 సూపర్ యాప్ ను పార్టీ శ్రేణులతో కలసి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైయస్సార్ సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తూ అణచివేసే ధోరణిలో వ్యవహరిస్తోందన్నారు. కూటమి కుట్రలను తిప్పికొడుతూ వైయస్సార్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు మధ్య అనుసంధానంగా ఉండాలనే సదుద్దేశంతో "జగన్ 2.0 సూపర్ యాప్" ఏర్పాటు చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న దురాగతాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ "జగన్ 2.0 సూపర్ యాప్" ను డౌన్లోడ్ చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు .....!



**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా కట్ట వెంకటేశ్వర్లు శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లాలో అల్లూరు సామాజిక వైద్య శాలలో డిప్యూటీ సివిల్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పదోన్నతి పై అనంతపురం జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ గా బదిలీ పై వచ్చారు. అనంతపురం జిల్లా లోని ప్రజానీకం ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని దానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని సామాన్య జనానికి అవసరమైన వైద్య ఆరోగ్య సేవలు సంపూర్ణంగా అందేందుకు శాయశక్తుల కృషి చేస్తానని ఆయన చెప్పారు. అదేవిధంగా వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో అలసత్వం లేకుండా కృషి చేయాలన్నారు. ఐవిఆర్ఎస్‌లో సత్ఫలితాలు కనబడే విధంగా సేవలందించాలన్నారు. సిబ్బంది సమస్యలు పరిష్కారంలో తాను ముందుంటానని, అదేవిధంగా సిబ్బంది ప్రజలకు సహృదయంతో ఆరోగ్య సేవలందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది, సంఘ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

## మందకృష్ణ మాదిగ కాలనీ బోర్డును నిర్మించాలి

- ఎమ్మార్పీఎస్ జయరాం మాదిగ డిమాండ్

**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురం ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కేటాయించిన ప్రభుత్వ భూమి ని అనంతపురం రూరల్ మండలంలోని కురుగుంట్ల గ్రామ శివార్లలోని మందకృష్ణ మాదిగ కాలనీలో మాదిగ కులాలకు చెందిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కేటాయించిన నివేశ స్థలాలలో కొందరు అగ్రకుల నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కాలనీ కి పెట్టిన బోర్డుని తొలగించారని తీవ్ర విచారం చేశారు. అనంతరం ఆ బోర్డుని పునః నిర్మాణం చేయకపోతే రాబోవు కాలంలో తీవ్ర ఆందోళనలకు కృషి చేస్తూ ఉద్యమాలను తీవ్రతం చేస్తామని జయరాం మాదిగ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మార్పీఎస్ నాయకులు సైదాపురం వెంకటరమణ, లక్ష్మణ్, మారుతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎంపీడీవోగా ప్రభాకర్ బాధ్యతలు స్వీకరణ

- స్వాగతం పలికిన కార్యాలయ సిబ్బంది

**పామిడి– సూర్య వాస్తవం:** పామిడి మండల నూతన ఎంపీడీవోగా డి.ప్రభాకర్ శు క్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా వృత్తిపట్ల ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు వేగవంతముగా పరిష్కరించడమే తన ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు.



# అసమర్థ ప్రధాన్ పదవికి సోనమ్ వాంగ్చుక్ ప్రాణం పణంగా పెట్టాలా

- నీట్ సంక్షోభం మరింత తీవ్రం
- డా. ముచ్చుకోట సురేష్ బాబు



**అనంతపురం – సూర్య వాస్తవం :** ఇరవై మంది విద్యార్థుల ఆత్మహత్యలు, పరీక్షల అవకతవకలు, సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్షతో విద్యా సంస్కరణలపై దేశవ్యాప్తంగా డిమాండ్ చేస్తోంది. భారతదేశంలోని పోటీ పరీక్షల వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలలో ఎన్నడూ లేనంత విశ్వసనీయత సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. నీట్–యూజీ పరీక్షలకు సంబంధించి విద్యార్థుల ఆత్మహత్యలు, పరీక్షలలో అవకతవకల ఆరోపణలు, విద్యా సంస్కరణల కోసం సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల పారదర్శకత, విశ్వసనీయత మరియు విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ఆందోళనలకు దారితీశాయి. తాజా విషాద సంఘటన హర్యానాలోని ఫరీదాబాద్‌లో చోటుచేసుకుంది. జాతీయ పరీక్షల సంస్థ విడుదల చేసిన అధికారిక ఆన్సర్ కీ ఆధారంగా తన మార్కులను అంచనా వేసుకున్న 18 ఏళ్ల నీట్ అభ్యర్థిని ఆశించిన ఫలితం రాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఆమె నివాసముంటున్న అపార్ట్‌మెంట్ 16వ అంతస్తు నుంచి దూకి ప్రాణాలు తీసుకున్న ఈ ఘటన కుటుంబ సభ్యులను, సహ విద్యార్థులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఈ ఘటన దేశంలోని అత్యంత క్లిష్టమైన ప్రవేశ పరీక్షలలో ఒకటైన నీట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్రమైన మానసిక ఒత్తిడిని మరోసారి వెలుగులోకి తెచ్చింది. దీర్ఘకాలిక చదువు ఒత్తిడి, అపజయం పట్ల భయం, పరీక్షల అనిశ్చితి, కుటుంబం మరియు సమాజం నుంచి వచ్చే అంచనాలు యువతను తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తున్నాయని మానసిక ఆరోగ్య నిపుణులు పలుమార్లు హెచ్చరిస్తున్నారు. ఈ విషాదం జరుగుతున్న సమయంలోనే నీట్–యూజీ పరీక్షలపై వివాదాలు కొనసాగుతున్నాయి. ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షల నిర్వహణలో అవకతవకలు, పరీక్షల రద్దు, న్యాయపరమైన వివాదాలు, మళ్లీ పరీక్షల నిర్వహణ వంటి పరిణామాలు లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర అనిశ్చితిని సృష్టించాయి. ప్రవేశాలు, ర్యాంకులు, పరీక్షల ఫలితాలపై నెలల తరబడి కొనసాగిన సందిగ్ధ పరిస్థితి దేశంలోని అత్యంత కీలక వైద్య ప్రవేశ పరీక్ష విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

ఈ నేపథ్యంలో విద్యావేత్త, ఆవిష్కర్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనం వాంగ్‌చుక్ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. యువత ఆధ్వర్యంలోని కాక్‌రోచ్ జనతా పార్టీ నిర్వహిస్తున్న ఉద్యమానికి ఆయన మద్దతు తెలుపుతున్నారు. పోటీ పరీక్షలలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సమగ్ర దర్యాప్తు, ముఖ్యంగా నీట్ ప్రశ్నాపత్ర లీక్ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు, పరీక్షల నిర్వహణలో బాధ్యతాయుత వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఈ ఉద్యమం డిమాండ్ చేస్తోంది. పరీక్షల నిర్వహణలో వైఫల్యాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కూడా ఉద్యమకారులు కోరుతున్నారు. వాంగ్‌చుక్ నిరాహార దీక్ష 19వ రోజుకు చేరుకోగా, ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారినట్లు వైద్యులు తెలిపారు. ఇప్పటివరకు తొమ్మిది కిలోలకుపైగా బరువు తగ్గిన ఆయన ప్రస్తుతం నీరు, ఎలక్ట్రోలైట్ ద్రావణాలపైనే ఆధారపడుతున్నారని సమాచారం. దీర్ఘకాలిక నిరాహార దీక్ష వల్ల అవయవాల పనితీరు దెబ్బతినే ప్రమాదం, రక్తపోటు తగ్గడం, రక్తంలో చక్కెర స్థాయిలు ప్రమాదకరంగా పడిపోవడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ, ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకునే వరకు తన శాంతియుత నిరసనను కొనసాగిస్తానని వాంగ్‌చుక్ ప్రకటించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిరసన డిమాండ్లపై స్పందించడం కంటే వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడంపైనే దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. ఢిల్లీ హైకోర్టు ఎదుట ప్రభుత్వం వైద్యుల ద్వారా ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అయితే, నిరాహార దీక్షల ద్వారా వచ్చిన డిమాండ్లను అంగీకరిస్తే భవిష్యత్తులో అలాంటి నిరసనలకు ప్రోత్సాహం లభిస్తుందనే ఆందోళన ప్రభుత్వ వర్గాల్లో ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే, ప్రభుత్వ మౌనం విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజ సంస్థల నుంచి తీవ్ర విమర్శలకు దారితీసింది. జాతీయ స్థాయి పరీక్షల విశ్వసనీయతను కాపాడాలంటే పరిపాలనా హామీలు మాత్రమే కాకుండా తక్షణ విధానపరమైన సంస్కరణలు అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు. విద్యా నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రస్తుతం నెలకొన్న సంక్షోభం కేవలం ఒకే పరీక్షకు పరిమితం కాదు. వరుసగా చోటుచేసుకుంటున్న వివాదాలు మొత్తం పరీక్షల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి. కోట్లాది మంది విద్యార్థుల్లో ఆందోళన, భయాందోళనలు పెరుగుతున్నాయి. పరీక్షలలో జరిగిన అవకతవకలపై పారదర్శక దర్యాప్తు, ప్రశ్నాపత్రాల లీకులను అరికట్టేందుకు కఠిన భద్రతా వ్యవస్థ, స్వతంత్ర పర్యవేక్షణ వ్యవస్థ, విద్యార్థుల మానసిక ఆరోగ్య సేవల విస్తరణ వంటి చర్యలు అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇటీవలి విషాద సంఘటనలు ఒక పోటీ పరీక్షలో విజయం సాధించడం కోసం ఏ విద్యార్థి ప్రాణం బలికాకూడదనే చేదు వాస్తవాన్ని మరోసారి గుర్తు చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా పెరుగుతున్న ప్రజాభిప్రాయం మధ్య భారత పరీక్షల వ్యవస్థపై తిరిగి విశ్వాసాన్ని నెలకొల్పే విధంగా న్యాయబద్ధమైన, పారదర్శకమైన, విద్యార్థి కేంద్రిత సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం అత్యవసరంగా మారింది.

# సమస్యలను వేగంగా పరిష్కరించాలి

- కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..





**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలో శుక్రవారం ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదిరిపికొండ పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రజలు నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 187 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్దేశిత గడువులోపు వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలో ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, వరుసగా నాలుగు వారాల పాటు ఇక్కడికి రావడం జరుగుతుందన్నారు. ఇక్కడ ప్రజల నుంచి అర్జీలను ప్రజల నుంచి తీసుకోవడం జరిగిందని, వాటిలో పరిష్కరించగలిగినవి పరిష్కరించాలన్నారు. పెన్షన్, ఉపాధి, హౌసింగ్, విద్యుత్, తదితర శాఖలకు చెందిన అర్జీలను ఖచ్చితంగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించలేనివి ఎందుకు పరిష్కరించలేము అనేది తెలియజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గురువారం తహసిల్దార్లు వారి మండలంలో ఒక గ్రామాన్ని విజిట్ చేయడానికి పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెలకు నాలుగు వారాలు పాటు ప్రతివారం ఒకే గ్రామానికి వెళ్లడం జరుగుతుందని, ఉదిరిపికొండ గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అనంతపురం ఇంచార్జి ఆర్డీవో రామ్మోహన్, తహసీల్దార్ మోహన్ కుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రతి స్టేషన్‌కు ఒక లాప్టాప్

- అనంతపురం పోలీసులకు ఫోర్టినెట్ ఇండియా నుంచి రూ.10 లక్షల విలువైన అత్యాధునిక ల్యాప్‌టాప్‌లు





**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** ప్రపంచంలో అగ్రగామి సైబర్ సెక్యూరిటీ సంస్థ అయిన లిఫోర్టినెట్‌లి తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా పోలీసులకు రూ.10 లక్షల విలువైన 20 అత్యాధునిక ల్యాప్‌టాప్ లను విరాళంగా అందించింది. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శు క్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఫోర్టినెట్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్, ఏజీఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎ.జి. అనిల్ కుమార్‌తో కలిసి ఈ ల్యాప్‌టాప్‌లను జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పి.జగదీష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఫోర్టినెట్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ మాట్లాడుతూ.....సమాజంలో సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు, ముఖ్యంగా పోలీసు వ్యవస్థను డిజిటల్‌గా మరింత బలోపేతం చేయడానికి తమ సంస్థ కట్టుబడి ఉందన్నారు. అనంతపురం జిల్లా పోలీసులకు మరో రూ.40 లక్షల విలువైన హైఎండ్ ల్యాప్‌టాప్‌లను పది రోజుల్లో అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ ల్యాప్‌టాప్‌లు రక్షక్ స్కూల్ లో డిజిటల్ విద్యా సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు, జిల్లా పోలీసుల సైబర్ క్రైమ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి సైబర్ నేరాల నియంత్రణలో అనంతపురం పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఈ సహకారం ఉపయోగపడుతుందన్నారు. ల్యాప్‌టాప్‌లను స్వీకరించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఐపీఎస్ మాట్లాడుతూ....ఫోర్టినెట్ సంస్థ అందించిన ఈ ఉదార సహకారం పోలీసు శాఖకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రక్షక్ స్కూల్‌తో పాటు సైబర్ క్రైమ్ విభాగం సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఈ పరికరాలు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ వ్యవస్థలు కలిసి పనిచేస్తే సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఫోర్టినెట్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ కు, అలాగే ఈ సీఎస్ఆర్ కార్యక్రమాన్ని అనంతపురం పోలీసులకు అందేలా సమన్వయం చేసిన ఏజీఎస్ ఫౌండేషన్ ఎ.జి. అనిల్ కుమార్ కు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ కోర్టుని ధిక్కరించడం దుర్మార్గం...

- గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన కుట్రలు బయటపడుతున్నాయి..
- చంద్రబాబు నాయుడుపై నిరాధార ఆరోపణలు చేయడం జగన్‌కు తగదు.
- చంద్రబాబు సచ్ఛీలతకు మరో రుజువు కోర్టు తీర్పు
- మరి జగన్ మాటేమిటి? : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూటి ప్రశ్న



**రాయదుర్గం – సూర్య వాస్తవం :** జగన్ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై పెట్టిన రాజకీయ కుట్రపూరిత కేసులు న్యాయస్థానాల్లో ఒక్కొక్కటిగా వీగిపోతున్నాయని, అయితే, తనపై ఉన్న సీబీఐ కేసులపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాయదుర్గంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ ఆయన తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేలకోట్ల ప్రజాధనాన్ని స్వాహా చేయకపోతే..? సీబీఐ కోర్టు విచారణలకు ఎందుకు హాజరు కావడం లేదు? పదేపదే ఎందుకు వాయిదాలు కోరుతున్నారని కాలవ సూటిగా ప్రశ్నించారు. కోర్టు వాయిదాలకు ఏళ్ళ తరబడి డుమ్మా కొడుతున్న జగన్ ఎంతకాలం తప్పించుకు తిరుగుతారన్నారు. అధికార దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై నమోదైన కేసుల్లో విచారణను ఎదుర్కొనే ధైర్యం లేకనే జగన్ కోర్టులకు మొహం చాటేస్తున్నారని ధ్వజమెత్తారు. నిష్ట, నిబద్ధత, పారదర్శకతతో ప్రజాసేవ చేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడుని, ఆయన ప్రతిష్ఠను దెబ్బతీయాలనే రాజకీయ కక్షతో నాటి వైసీపీ ప్రభుత్వం వరుసగా అక్రమ కేసులు నమోదు చేసిందని ఆరోపించారు. నిష్కళంక రాజకీయ జీవితాన్ని గడిపిన చంద్రబాబు నాయుడుపై నిరాధార ఆరోపణలు చేయడం రాష్ట్ర ప్రజలను అవమానించడమేనని మండిపడ్డారు. నాడు చంద్రబాబు నాయుడుపై మోపిన కుట్రపూరిత కేసులు న్యాయస్థానాల్లో ఒక్కొక్కటిగా వీగిపోతున్నాయన్నారు. ఇటీవల అసైన్డ్ భూముల వ్యవహారంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు చంద్రబాబు నాయుడు నిజాయితీకి అద్దం పట్టిందని కాలవ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంలో ప్రజాప్రయోజనం ఏమాత్రం లేదని, అది పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో వేసిన కేసేనని హైకోర్టు స్పష్టం చేసిందన్నారు. రాజకీయ కక్షసాధింపునకు చట్టాలను ఆయుధంగా ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హైకోర్టు చేసిన వ్యాఖ్యలు వైసీపీ నాయకత్వానికి గట్టి హెచ్చరిక అని అన్నారు.

2019–2024 మధ్య చంద్రబాబు నాయుడుపై మొత్తం 22 కేసులు నమోదు చేశారని, అందులో 8 కేసులు సీఐడీ ద్వారా రాజకీయ దురుద్దేశంతో పెట్టించారని ఆరోపించారు. ఇన్నర్ రింగ్ రోడ్, స్కిల్ డెవలప్‌మెంట్, ఉచిత ఇసుక విధానం వంటి అనేక అంశాల్లో నమోదైన కేసులు న్యాయస్థానాల ముందు నిలవలేకపోయాయని చెప్పారు. లోకేష్, మంత్రి నారాయణపై కూడా ఇదే విధంగా రాజకీయ కక్షతో కేసులు బనాయించారని విమర్శించారు. నాడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠను దెబ్బతీయాలని వైసీపీ దుర్మార్గులు చేసిన కుట్రలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయన్నారు. కోర్టుతీర్పులు వైసీపీ నాయకత్వానికి గట్టి చెంపపెట్టని, సత్యం చివరికి గెలుస్తుందనే విషయాన్ని న్యాయస్థానాలు మరోసారి నిరూపించాయన్నారు. జగన్ రెడ్డిపై ఉన్న సీబీఐ కేసుల్లో అతను ఎప్పుడు విచారణను ఎదుర్కొంటారని నిలదీశారు. ప్రజలకు దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# పిఎండిఎస్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన కలెక్టర్

- రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి
- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**శ్రీ సత్యసాయి బ్యూరో – సూర్య వాస్తవం:** రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం తలుపుల మండల పరిధిలోని వేపమావ్ పేట గ్రామంలో పిఎండిఎస్ పద్ధతిలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక మహిళా రైతు నాగిరెడ్డి సంధ్యారాణి (భర్త ఎన్. రామకృష్ణారెడ్డి) తనకున్న 1.60 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను ,ఈ వినూత్న పద్ధతిలో సాగు చేస్తున్న పంట పొలాలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ (ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్) పద్ధతి ద్వారా సాగు చేయడం వల్ల కలిగే లాభాలను, ఆ విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య కలెక్టర్ కు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత 'ఎల్ నినో' ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులెవరూ భూములను వృథాగా ఎండబెట్టకుండా ఈ పిఎండిఎస్ పద్ధతిలో పంటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు. తక్కువ నీటితో, ప్రకృతి సిద్ధంగా ఎక్కువ లాభాలు అర్జించే ఈ విధానం వైపు రైతులందరూ ముందుకు రావాలని ఆయన కోరారు.



రైతుల్లో నూతనోత్తేజం నింపుతూ, క్షేత్రస్థాయిలో వ్యవసాయ పనులను ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక చొరవ చూపారు. జిల్లాలో జరుగుతున్న సాగు పనుల పరిశీలనలో భాగంగా, కలెక్టర్ గారు స్వయంగా పొలంలోకి దిగి రైతులతో ముచ్చటించారు. అనంతరం ఆయన స్వయంగా వ్యవసాయ క్షేత్రంలో విత్తనాలను విత్తారు. కలెక్టర్ సరళతను, వ్యవసాయ పనుల పట్ల ఆయన చూపిన ఆసక్తిని చూసి స్థానిక రైతులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ సాగులో మంచి దిగుబడులు సాధించాలని ఈ సందర్భంగా అధికారులకు, రైతులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా తలుపుల మండ కేంద్రంలో విత్తన వేరుశనగ పంపిణీ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని రైతులందరికీ నాణ్యతల రాజీ లేకుండా సకాలంలో నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయడానికి అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీఓ కలావతి ,డిఎఒ కృష్ణయ్య,తలుపుల తహసీల్దార్ మురళీ కృష్ణ , ఎంపీడీవో,మండల వ్యవసాయ అధికారి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఇతర మండల అధికారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఈ నెల 22న "తల్లీకి వందనం" నిధులు విడుదల

- అర్హులైన ఎస్సీ విద్యార్థులు బ్యాంక్ ఖాతాలు, ఎన్‌పిసిఐ సీడింగ్ వెంటనే పూర్తి చేసుకోవాలి



**శ్రీ సత్యసాయి బ్యూరో – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "తల్లీకి వందనం" పథకం కింద 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు జూలై 22వ తేదీన ఆర్థిక సహాయాన్ని విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ, సాధికారత అధికారి ఎం.శ్రీరాములు ఒక ప్రకటనలో కోరారు. ఈ నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అర్హులైన ఎస్సీ విద్యార్థులలో బ్యాంక్ ఖాతా లేనివారు లేదా ఎన్ పి సి ఐ సీడింగ్ పెండింగ్ ఉన్నవారు వెంటనే ఆయా ప్రక్రియలను పూర్తి చేసుకోవాలని బ్యాంక్ ఖాతా లేని విద్యార్థుల సౌకర్యార్థం పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లో కేవలం రూ. 200లతో కొత్త ఖాతా ప్రారంభించు కునేందుకు ప్రత్యేక అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఖాతా ప్రారంభానికి కావలసిన పత్రాలు ఆధార్ కార్డు,10వ తరగతి మార్కుల మెమో లేదా జన్మదిన ధృవీకరణ పత్రం ఆధార్ కార్డుకు అనుసంధానమైన మొబైల్ నంబర్ (ఓటీపీ కొరకు) రూ. 200 ఖాతా ప్రారంభ రుసుము,మైనర్ విద్యార్థుల కొరకు: 18 సంవత్సరాల లోపు వయసున్న మైనర్ విద్యార్థులైతే వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ఆధార్ మరియు బయోమెట్రిక్ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేయవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ చొరవ తీసుకుని, తమ కళాశాలలోని అర్హులైన ఎస్సీ విద్యార్థులందరినీ గుర్తించి, అవసరమైన పత్రాలతో సమీప పోస్ట్ ఆఫీస్ నందు ఖాతాలు తెరిపించాలని కోరడమైనది. జూలై 22న నిధులు విడుదల కానున్నందున, పెండింగ్ బ్యాంక్ ఖాతాలు మరియు ఎన్ పి సిఐ ప్రక్రియను 100శాతం అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులు స్పష్టం చేశారు.

# శాకాంబరి అలంకరణలో కన్యకా పరమేశ్వరి దేవి



**పామిడి – సూర్య వాస్తవం:** ఆషాడమాసం శుక్రవారం సందర్భంగా పామిడి వాసవి కన్యకా ప్రమేశ్వరి అమ్మవారిని వివిధ పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో శాకామ్బరి అలంకరణతో అలంకరణ చేశారు. వాసవి మాతృ మండలి ఆధ్వర్యంలో మహిళలు ఇష్టకామేశ్వరి వ్రతం భక్తి భావంతో ఘనంగా ఆచరించారు. వాసవి అమ్మవారి ప్రాకర ఉత్సవం, డోలోత్సవం, అష్టోత్తరపూజలు నిర్వహించిమహా మంగళ హారతి గావించి తీర్థ ప్రసాదం అందించారు. అల్పాహారవిందు గావించారు అమ్మవారిని చూడడానికి భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రారంభించని పనులు రద్దు చేయండి

- తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వండి
- ఇంజనీరింగ్ శాఖ అధికారుల సమీక్షలో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ
- హాజరైన సీఈఓ విజయలక్ష్మి, పీ.ఆర్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు



**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** ఉమ్మడి జిల్లాలో 15వ ఆర్థిక సంఘం, జెడ్పీ జనరల్ ఫండ్ కింద మూడేళ్లలో మంజూరై, ఇంకా మొదలుపెట్టని పనులను రద్దు చేయాలని జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు. జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి అధ్యక్షతన జెడ్పీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి చైర్ పర్సన్ గిరిజమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సబ్ విడిజన్ల వారీగా జెడ్పీ నిధులతో మంజూరైన వివిధ పనుల గురించి ఆరా తీశారు. ఇంకా మొదలుపెట్టని పనులు ఏము న్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ప్రారంభించని పనులను ఇక మొదలు పెట్టొద్దని పేర్కొన్నారు. తాగునీటి సమస్య ఎక్కడెక్కడ ఎక్కువగా ఉందో గుర్తించి, తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

### ఇస్రో శాస్త్రవేత్తల మూకుమ్మడి రాజీనామా..

# దేశ ప్రతిష్టకు మాయని మచ్చ

- శాస్త్రవేత్తల రాజీనామాకు నైతిక బాధ్యతగా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ రాజీనామా చేయాలి
- షేక్ సైదా ఏపీసీసీ అధికార ప్రతినిధి



**పొదిలి – సూర్య వాస్తవం :** ప్రతిష్టాత్మకమైన ఇస్రో శాస్త్రవేత్తల ముకుమ్మడి రాజీనామా భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థకు గొడ్డలి వేటు లాంటిదనీ,ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇస్రో సమస్తకు ఇలాంటి దుస్థితి దాపరించడం పుష్కర కాలం పాటు దేశాన్ని పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వమే! కారణమని, మిస్సైల్ మ్యాన్ గా పేరు గాంచిన స్వర్గీయ అబ్దుల్ కలాం. నడియాడిన ఇస్రో సంస్థలో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం. దేశ అంతరిక్ష పరిశోధన మరియు శాస్త్ర సాంకేతిక రంగాలకి తీవ్రమైన అవమానం శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి పెద్ద ఎదురుదెబ్బని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒక ప్రకటనలో తెలిపారు శాస్త్రవేత్తలతో చాలీ,చాలని జీతాలతో వెట్టి చాకిరి చేయించు కుంటున్న. మోడీ అహంకార, నిరంకుశ అసమర్థ,అవినీతి పాలన. ఇప్పటికే 120 మంది సీనియర్ శాస్త్రవేత్తలు ఏ గ్రూప్ శాస్త్రవేత్తలు రాజీనామా చేయడం దేశ ప్రతిష్ట కే! మాయని మచ్చ. దేశ భద్రత, శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రైవేటీకరణ మూలంగానే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీనికి ప్రధాని మోడీ ఎన్డీఏ కూటమి బాధ్యత వహించాలనీ సైదా అన్నారు. ఈ పరిణామా లపై కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బాధ్యతా రహితంగా వ్యవహరిం చడం సమంజసం కాదని ,ఇదంతా పాలన వ్యవహారమని ఎంతోమంది వస్తుంటారు పోతుంటారని నిర్లక్ష్యంగా మాట్లాడటం మంత్రికి తగదు. దేవుడి పేరుతో, దయ్యాల పేరుతో ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చిన మూఢనమ్మకాలతో దేశ ప్రజలను మభ్యపెట్టే! మోడీపాలనలో శాస్త్ర సాంకేతిక రంగంలో భారత దేశం అభివృద్ధి చెందుతున్నదని ఆశించడం. మన మూర్ఖత్వమే అవుతుందనీ ఆయన అన్నారు. ఈ పరిణామాలకు నైతిక బాధ్యతగా కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# కోర్టులో నేడు ప్రత్యేక లోక్ అదాలత్



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఉరవకొండ కోర్టు ఆవరణలో ఈ నెల 18న (శనివారం) ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్. ఖాజామోయినుద్దీన్ తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో చెక్ బౌన్స్ కేసులను మాత్రమే రాజీ ద్వారా పరిష్కరించే అవకాశం కల్పించినట్లు ఆయన వెల్లడించారు. ఉరవకొండ కోర్టులో పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసులలో రాజీకి సిద్ధంగా ఉన్న పక్షాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందని చైర్మన్ పేర్కొన్నారు.

# రాజకీయాల కంటే అభివృద్ధిపై సమాధానం చెప్పాలి: ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** రాజకీయ ఆరోపణలు, ఘర్షణలు మానుకుని ప్రొద్దు టూరు అభివృద్ధి, యువతకు ఉద్యోగాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార, ప్రతిపక్ష పార్టీలు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ప్రొద్దు టూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఇర్ఫాన్ బాషా అన్నారు. శు క్రవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బస్‌స్టాండ్ ప్రారంభం, పరిశ్రమల ఏర్పాటు, నిరుద్యోగ భృతి వంటి హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో జరిగిన రాజకీయ ఘర్షణలు, నందం సుబ్బయ్య హత్య కేసు దర్యాప్తుపై ప్రశ్నలు లేవనెత్తిన ఆయన, మార్కెట్ షెడ్ల వ్యవహారంపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వివరణ ఇవ్వాలని కోరారు. ఇకపై కూటమి ప్రభుత్వం చేసే ప్రతి అక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.

# శింగనమల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్

## - అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**శింగనమల – సూర్య వాస్తవం :** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన ప్రజలు, నాయకులు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన పలు అర్జీలను ఎమ్మెల్యేకు అందజేశారు. అర్జీలను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని వీలైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారు లను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, సమస్యలను సత్వరమే పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు.

# తాడిపత్రి, గుత్తి హైవేపై ప్రమాదాలకు చెక్..

## - బండల స్క్రాప్ నిల్వకు సొంత స్థలం కేటాయించిన ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి – సూర్య వాస్తవం :** చుక్కలూరు హైవే పరిసర ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా గ్రానైట్, నల్లబండల స్క్రాప్ పేరుకుపోవడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మార్జిన్లు ఆక్రమించబడటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండగా, ట్రాఫిక్ అంతరాయం కూడా ఏర్పడుతోంది. ఈ సమస్యను గుర్తించిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి స్క్రాప్ నిల్వ కోసం తన సొంత 40 అడుగుల స్థలాన్ని కేటాయించారు. దీంతో రోడ్డు పక్కన ఉన్న స్క్రాప్‌ను అక్కడికి తరలించే అవకాశం ఏర్పడింది. ఈ చర్యతో హైవేపై ప్రమాదాల ముప్పు తగ్గడంతో పాటు వాహనాల రాకపోకలు మరింత సాఫీగా సాగనున్నాయని స్థానికులు భావిస్తున్నారు. అలాగే స్క్రాప్ నిల్వకు స్థలం కోసం ఇబ్బందులు పడుతున్న గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులకు కూడా ఇది ఉపయుక్తంగా మారనుంది. స్థానిక సమస్యల పరిష్కారానికి తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల భద్రతకు, రవాణా సౌకర్యాల మెరుగుదలకు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మదరస రబ్బానియా విద్యార్థులకు బ్యాగులు వితరణ






**కదిరి – సూర్య వాస్తవం :** కదిరి పట్టణంలోని స్థానిక కాలేజీ రోడ్డు జెండామాను వీధిలో గల మదరస రబ్బానియా విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందచేశారు. ఈ కార్యక్రమం లో మదరస కార్యదర్శి హాజీ అత్తార్ మహబూబ్ బాషా, అధ్యక్షులు హాజీ జాఫర్ సాదిక్, కోశాధికారి పి. అజీం ఖాన్, ఉప కార్యదర్శి అన్వర్ బాషా, హాఫీజ్ అహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.మదరస కార్యదర్శి హాజీ అత్తార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ..... మదరస విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణ తో సోదరీ, సోదరుల భావంతో, ఇతరుల పట్ల గౌరవ ప్రవర్తన కలిగి వుండాలన్నారు. “ఇస్లాం” ప్రేమకు, శాంతికి ప్రతిరూపమని, ఇతరులకు కష్టం కలిగించకూడదని నేర్పుతుందని అన్నారు.

# హాస్టళ్లను తనిఖీ చేసిన ఎస్సీ కమిషన్ చైర్మన్





**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం:** మండలంలో ముడుమాల గుండాపురంలో గత ఫిబ్రవరి నెలలో అనుమానా స్పదంగా మృతి చెందిన దళిత యువకులు సతీష్ ఓబులేసు వారి చిత్రపటాలకు పూల వేసి ఎస్సీ కమి షన్ చైర్మన్ కే ఎస్ జవహర్ నివాళలర్పించారు. అనంతరం బాధితుల కుటుంబాలను ఓదార్చి వివరాలను అడిగి, తెలుసుకొని కేసులోని అసలు వాస్తవాలు బయటకు తీసేందుకు ఒక ఐపిఎస్ అధికారి ఆధ్వర్యంలో విచారణ జరపాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ హాస్టల్, ఎస్సీ హాస్టల్‌ను ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లలోని విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వసతులు, భోజన నాణ్యత, తాగునీరు, విద్యా సౌకర్యాలు, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అక్కడ హాస్టల్ లోనే భోజనం చేశారు.

ఆయన వెంట బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్, చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య, హాస్టల్ వార్డెన్లు, పోలీసు సిబ్బంది, ఎమ్మార్పీఎస్ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో 396ను వెంటనే రద్దు చేయాలి

## - రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం పెన్‌డౌన్ (ఎస్ఆర్ఓ)



**పామిడి – సూర్య వాస్తవం :** గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలోని దస్తావేజు లేఖర్లు శుక్రవారం ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నూతనముగా ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 196ను వెంటనే రద్దు చేయాలని, పామిడి దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం (ఎస్ ఆర్ ఓ) సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పెన్ డౌన్ రూపంలోధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టినటువంటి జిఓ నెం.396ను వ్యతిరేకిస్తున్నా మని పామిడి సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలోని దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు ,డి.టి.పి ఆపరేటర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. 396 ను రద్దు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని మెమోరాండంను సబ్ రిజిస్టార్ కు సమర్పించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలతో పాటు కక్షిదారులకు సంబంధించి స్వంత వ్యవహారమైన దస్తావేజు తయారీ విధానమును కూడా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలకు అప్పగిస్తూ జారీ చేయడం శోచనీయమ న్నారు. వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పామిడి సబ్ రిజిష్టరు కార్యాలయం పరిధిలో ఈనెల 20నుండి 31వరకు దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు , డి.టి.పి ఆపరేటర్లు పెన్ డౌన్ చేయడం జరుగుతుందని మరియు ప్రజలు అందరు ఈనిరసన కార్యక్రమానికి సహకరించాల ని వారు కోరడమైనది. బ్రిటిష్ కాలం నుంచి దస్తా వేజులు వ్రాయడం ద్వారా నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నటువంటి దస్తావేజు లేఖర్ల ఉపాధిని కోల్పోవడం జరుగుతుందని. దస్తావేజు లేఖరుల వృత్తిని ప్రభుత్వ విధానాల ద్వారా తమ పొట్ట కొట్టకుండా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు.



# అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ సీడీపీఓ రెడ్డి రమణమ్మ

**ఓబులదేవరచెరువు – సూర్య వాస్తవం:** ఓబులదేవరచెరువు మండలం మామిళ్లకుంట్లపల్లి అంగన్‌వాడీ సెంటర్--2ను అడిషనల్ సీడీపీఓ రెడ్డి రవణమ్మ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి కేంద్రం పనితీరును పరిశీలించారు. కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, నవ చేతన వ్యాప్ ని అనసరించాలని అలాగే హాజరు వివరా లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలోని బాలింతల ఇళ్లను సందర్శించిన సీడీపీఓ, ప్రభుత్వం అందిస్తున్న కోడిగుడ్లు, బాలా మృతం, పాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహార పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి అర్హులైన తల్లి, చిన్నారికి సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని అడిషనల్ సీడీపీఓ రెడ్డి రవణమ్మ తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ రిలే దీక్షల విరమణ



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి తహశీల్దార్ కార్యాలయం ఎ దుట ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శు క్రవారం మూడో రోజుకు చేరాయి. తహసీల్దార్ పుణ్యవతి నిరసనకారులతో చర్చించారు. సమస్య లను పై అ ధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మీకు తప్పకుండా మేము న్యాయం చేస్తాము మీరు చెప్పిన సర్వే నంబర్స్ లో ప్రభుత్వ భూమిని మేము పరిశీ లించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేస్తాము మీ యొక్క ఆధార్ కార్డులు మాకు ఇ వ్వండి అని సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం దీక్షాపరు లకు మజ్జిగ తాగించి దీక్షలను విర మింపజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ ర్కింగ్ ప్రెసిడెంట్ అంజన ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి దళిత సోదరుల కు సోదరీ మనులకు పత్రికా సోదరులకు పోలీస్ శాఖ వారికీ రెవిన్యూశా ఖ వారికీ అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎ స్,గుంతకల్లు నియోజకవర్గం ఇం చార్జ్ అడవి రాముడు,గుత్తి టౌన్ అ ధ్యక్షులు హరికృష్ణ, స్వీపర్స్ కాలనీ కుళ్లాయి,రవి,సుంకమ్మ,శివమ్మ,అ పర్ణ,అనిత, ఆబ్బె దొడ్డి లాలెప్ప,కరీ డికొండ శివశంకర్, సంజీవ, విజయ వర్ధన్, రాజాపురం ఆటో అంజి, బండల రామాంజినేయులు, లాలు,ఊబి చర్ల ఓబులేసు, సలీం తదితరులు పాల్గొన్నారు.

# టెర్రర్..... ట్రీ...!

## - ప్రమాదకరంగా ఎండిపోయిన చెట్లు
## - రైల్వేస్టేషన్ రోడ్డులో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు
## - పక్కనే ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల
## - బేంబేలెత్తుతున్న విద్యార్థులు, వాహనదారులు
## - అయ్యా అధికారులు..... జర పట్టించుకోండి....!



**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** అనంతపురం పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు లోని ఆర్ట్స్ కాలేజ్ పక్కనే ఎండిపైఉన్న చెట్టు ఏ క్షణంలోనైనా జనాల పైన , వాహనాలపైకి, లేదా రోడ్లపైకి పడిపోయే అవకాశం ఉందొ అని స్థానికులు, ప్రయాణికులు, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు, అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై తక్షణమే ఎండిపోయిన చెట్టును తొలగించాలని అలాగే నగరంలో రోడ్ల వెంట ఎండిపోయిన చెట్లను సంబంధిత శాఖ అధికారులు గుర్తించి తొలగించడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనంతపురం పట్టణంలోని రోడ్లవెంట ఉన్న ఎండిపోయిన చెట్లను గుర్తించి తొలగించాలని ప్రయాణించే వాహనదారులు కోరుతున్నారు.



# డిఫరెంట్ కాన్సెప్ట్ కథ.. ఓ ...సుకుమారి

ఈ వారం ప్రేక్షకులకు వినోదం పంచడానికి వచ్చిన చిత్రం 'ఓ..! సుకుమారి'. కథాబలమున్న సినిమాలతో ప్రయాణం చేసే తిరువీర్ కథానాయకుడు కాగా.. ప్రముఖ కథానాయిక ఐశ్వర్య రాజేశ్ ఆయనతో జోడీ కట్టడం, ప్రచార చిత్రాలూ, సినిమాలోని కాన్సెప్ట్ ప్రేక్షకుల్ని ప్రముఖంగా ఆకర్షించిన అంశాలు. యాదగిరి అలియాస్ యాది (తిరువీర్) పెళ్లికి సిద్ధమవుతాడు. పక్క ఊరిలోని ఓ అమ్మాయిని చూడటానికి వెళ్లి దామిని (ఐశ్వర్య రాజేశ్)పై మనసు పడతాడు. ఆమెనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆ ఊళ్లో కూడా ఎలాగైనా దామినికి పెళ్లి చేసి సాగనంపాలనేది గ్రామస్తుల ప్లాన్. దానికి కారణం ఆమెకొక విచిత్రమైన సమస్య ఉండటమే. ఆమెను ముట్టుకోగానే షాక్ కొడుతుంది. ఆ సమస్య వల్ల ఊళ్లో వాళ్లు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతుంటారు. అందుకే యాది ఇష్టపడటమే ఆలస్యం... ఆ ఊరంతా కలిసి దామిని పెళ్లిని ఘనంగా చేసి సాగనంపుతుంది. అసలు చిక్కులు ఆ తర్వాతే మొదలవుతాయి. ముట్టుకుంటేనే షాక్ కొట్టే దామినితో యాదగిరి కాపురం ఎలా చేశాడు? అత్తారింట్లో దామిని ఎలా కలిసిపోయింది? ఆమెకున్న షాక్ సమస్యని తన భర్త ఊరి జనాలు ఎప్పుడు ఎలా తెలుసుకున్నారు? యాది పెళ్లి చేసుకోవాలనే నిర్ణయం వెనకున్న బలమైన ఆ కారణాలేమిటి? తదితర విషయాల్ని తెరపై చూడాల్సిందే.




తిరువీర్ ఇటీవల నటించిన 'పాపం ప్రతాప్'లో కథానాయకుడి పాత్రకు సమస్య ఉంటుంది. అది కూడా భార్యాభర్తల మధ్య కాపురానికి సవాల్‌గా నిలిచిన సమస్యే. ఇందులోనేమో కథానాయికకి సమస్య. ఈ రెండూ కూడా గ్రామీణ నేపథ్యంతో సాగే కథలే. మరికొన్ని సారూప్యతలూ కనిపిస్తాయి. ముట్టుకోగానే షాక్ కొట్టే ఓ అమ్మాయి... అది తెలియక ఆమెని పెళ్లి చేసుకున్న ఓ అబ్బాయి... ఆ ఇద్దరి మధ్య కలిసి కాపురం ఎలా సాగించారన్నది ఆసక్తిని రేకెత్తించే విషయమే. నాయకానాయికలు, నిర్మాతలు వినగానే సినిమా చేయడానికి ఒప్పుకొనేలా ప్రేరేపించే కథాంశమే ఇది. కథానాయికకి ఉన్న సమస్య ప్రపంచంలోనే ఒకరిద్దరికి మాత్రమే ఉన్న అరుదైనదని చెప్పారు. అలాంటప్పుడు ఆ సమస్యతో అంతగా కనెక్ట్ కాలేము. పోనీ, అరుదైన సమస్య కదాని సీరియస్‌గా ఏమైనా దాని గురించి చర్చించారా? అంటే అదీ లేదు. షాక్ సమస్య ఎందుకు వచ్చిందో చెప్పారు కానీ, చివరిలో ఎందుకు రాదో చెప్పలేదు.

## ప్రెగ్నెన్సీతోనే రాకా షూట్‌లో దీపికా పడుకొణె

ప్రెగ్నెన్సీతోనే రాకా షూట్‌లో దీపికా పడుకొణె

బాలీవుడ్ కథానాయిక దీపికా పడుకొణె వృత్తిపట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటున్నారు. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా వస్తున్న 'రాకా'లో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సినిమా కోసం ప్రెగ్నెన్సీతోనే ఆమె కఠినమైన యాక్షన్ సన్నివేశాలు షూట్ చేశారని సమాచారం. గతంలో 'ఎనిమిది గంటల పని' నిబంధన తెరపైకి తీసుకొచ్చిన దీపికా.. 'రాకా' కోసం మాత్రం ఎలాంటి నిబంధనలు లేకుండా పని చేసినట్లు తెలుస్తోంది. ఇక ఆమె రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్న విషయం తెలిసిందే. మెటర్నిటీ బ్రేక్ తీసుకునే ముందే, 'రాకా'లో తన షూటింగ్‌ను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అటు షూటింగ్‌లో పాల్గొంటూనే తన మొదటి కూతురు దువాను కూడా చూసుకుంటున్నారు. దీపిక లైఫ్‌ని ఇలా బ్యాలెన్స్ చేస్తుండడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం 2027లో విడుదల కానుంది. అత్యున్నత విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిస్తున్నారు. అల్లు అర్జున్‌తో దీపికా పడుకొణె తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకుంటుండటంతో ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.



## కియారాపై ట్రోల్స్...
## బ్రిటిష్ నటుడు బెనెడిక్ట్ ఆగ్రహం



గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో యశ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'టాక్సిక్ లోని 'తబాహి' వీడియో పాటపై ట్రోల్స్ వచ్చాయి. యశ్, కియారా మధ్య ఉన్న రొమాంటిక్ సన్నివేశాలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. యశ్‌ను ప్రశంసిస్తూ.. కియారాను విమర్శించడంపై 'టాక్సిక్'లో నటిస్తోన్న బ్రిటిష్ నటుడు బెనెడిక్ట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యశ్ అద్భుతంగా కనిపించాడంటూ కామెంట్ సెక్షన్‌లో ఎమోజీలతో నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ కియారా విషయానికి వస్తే, ఆమెను దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. 'పెళ్లి అయ్యాక కూడా ఇలాంటి సన్నివేశాల్లో నటించడం అవసరమా' అని మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం?. యశ్‌కు కూడా పెళ్లయింది.. ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేవలం నటీమణులపైనే ఎందుకు ఇంత దారుణంగా ట్రోలింగ్ జరుగుతోంది? వాస్తవాన్ని గ్రహించండి. వారు నటీనటులు. స్క్రీన్‌పై పాత్రలను పండించడం, కథకు తగ్గట్టుగా నటించడమే వారి పని' అని అన్నారు.

## సమంతకు సర్‌ప్రైజ్ సీమంతం



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంలో హ్యాపీ మూమెంట్స్‌ని ఎంజాయ్ చేస్తుంది. ఇటీవల సమంత తన భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి ఓ సన్నిహిత కుటుంబ వివాహ వేడుకకు హాజరయ్యారు. పెళ్లి వేడుకకు వెళ్లిన ఈ జంటకు అక్కడ స్నేహితులు, కుటుంబ సభ్యులు కలిసి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ప్లాన్ చేశారు. సమంత గర్భిణిగా ఉండటంతో ఎలాంటి హడావిడి లేకుండా అక్కడే చిన్నపాటి సీమంతం వేడుక నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో సమంతకు కొత్త దుస్తులు అందించి, స్వీట్లు తినిపించి ఆశీర్వదించారు. ఈ సర్‌ప్రైజ్‌ను అస్సలు ఊహించని సమంత ఒక్కసారిగా ఎమోషనల్ అయి స్నేహితుల ప్రేమాభిమానాలకు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాజ్ నిడిమోరు కూడా ఈ ప్రత్యేక క్షణాలను ఎంతో ఆస్వాదించినట్లు సమాచారం. ఈ వేడుకలో సమంత, రాజ్ నిడిమోరు ఒకే రంగు మెరూన్ సంప్రదాయ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రెగ్నెన్సీ గ్లోతో మెరిసిపోతున్న సమంత, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి గడిపిన ఆప్యాయ క్షణాలు సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోలు బయటకు రావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సమంత జీవితంలో ఇది మరపురాని జ్ఞాపకంగా నిలిచిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## రోహిత్ ఖాతాలో
# అన్‌బిలీవబుల్ వరల్డ్ రికార్డులు

ఇప్పటికే టీ20లు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ.. కేవలం 2027 వన్డే వరల్డ్ కప్ కోసమే బరిలోకి దిగుతున్నాడు. అయితే తాజాగా ప్రపంచకప్ ప్రణాళికల్లో రోహిత్ లేడని బీసీసీఐ తేల్చి చెప్పినట్లు సమాచారం. ఇంగ్లాండ్ తో జరిగే మూడో వన్డే తర్వాత తను క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించ వచ్చనే ఊహాగానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అతని అద్భుత రికార్డుల గురించి తెలుసుకుందాం. ఇండియా క్రికెట్ టీమ్ స్టార్ ఓపెనర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్ లో ప్రపంచంలోనే మోస్ట్ డేంజరస్ బ్యాటర్ గా సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశాడు. వన్డే ఇంటర్నేషనల్స్ (ాణ×) హిస్టరీలోనే ఒకే ఒక్క మ్యాచ్ లో 264 రన్స్ సంచలన స్కోర్ కొట్టి హైయెస్ట్ ఇండివిడ్యువల్ స్కోరర్ గా అగ్రస్థానంలో నిలిచాడు. వరల్డ్ వైడ్ గా వన్డే ఫార్మాట్ లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక ఏకైక క్రికెటర్ గా రోహిత్ నిలిచాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ లోని అన్ని ఫార్మాట్లు కలుపుకుని ఏకంగా 600 కి పైగా సిక్సర్లు బాది గ్లోబల్ సిక్స్-హిట్ లీడర్ గా సరికొత్త రికార్డ్ నెలకొల్పాడు. 2019 ఐసీసీ మెన్స్ వన్డే వరల్డ్ కప్ లో ఒకే ఎడిషన్ లో ఐదు సెంచరీలు కొట్టిన ఫస్ట్ మేల్ క్రికెటర్ గా హిస్టరీ క్రియేట్ చేయడంతో పాటు, కెప్టెన్ గా ఇండియాకు 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్, 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని అందించి రెండు ఐసీసీ టైటిళ్లు అందించిన లీడర్ గా ధోనీ తర్వాత స్థానంలో ఉన్నాడు. వన్డే, టీ20 ఫార్మాట్లలో రోహిత్ శర్మ సాధించిన అఫీషియల్ కెరీర్ రికార్డుల కంప్లీట్ డేటా చూస్తే, స్టులు 67 టెస్టులలో 4,300కిపైగా పరుగులతో పాటు 12 సెంచరీలు చేశాడు. అలాగే 287 వన్డేలలో 11,730 పరుగులు, 33 సెంచరీలు నమోదు చేశాడు. 159 టీ20లలో 4,231 పరుగులు చేయగా, అందులో 5 సెంచరలు ఉన్నాయి. రోహిత్ శర్మ వన్డే క్రికెట్ లో చూపించిన ఇంపాక్ట్, అతని సాలిడ్ రన్ రేట్



ఇంటర్నేషనల్ క్రికెట్ లోనే లెజెండరీగా నిలిచాయని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రెజెంట్ వన్డేలలో రోహిత్ శర్మ మోస్ట్ డిస్ట్రక్టివ్ ప్లేయర్లలో ఒకరు. అలాగే కెప్టెన్ గా కూడా వన్డే ప్రపంచకప్ ఫైనల్ కు 2011 తర్వాత రోహితే చేర్చడం విశేషం. సొంతగడ్డపై 2023లో జరిగిన ఎడిషన్ లో ఇండియా రన్నరప్ గా నిలిచింది. వన్డే, టీ20 ఫార్మాట్లలో రోహిత్ శర్మ సాధించిన అఫీషియల్ కెరీర్ రికార్డుల కంప్లీట్ డేటా చూస్తే, స్టులు 67 టెస్టులలో 4,300కిపైగా పరుగులతో పాటు 12 సెంచరీలు చేశాడు. అలాగే 287 వన్డేలలో 11,730 పరుగులు, 33 సెంచరీలు నమోదు చేశాడు. 159 టీ20లలో 4,231 పరుగులు చేయగా, అందులో 5 సెంచరలు ఉన్నాయి. రోహిత్ శర్మ వన్డే క్రికెట్ లో

చూపించిన ఇంపాక్ట్, అతని సాలిడ్ రన్ రేట్ ఇంటర్నేషనల్ క్రికెట్ లోనే లెజెండరీగా నిలిచాయని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రెజెంట్ వన్డేలలో రోహిత్ శర్మ మోస్ట్ డిస్ట్రక్టివ్ ప్లేయర్లలో ఒకరు. అలాగే కెప్టెన్ గా కూడా వన్డే ప్రపంచకప్ ఫైనల్ కు 2011 తర్వాత రోహితే చేర్చడం విశేషం. సొంతగడ్డపై 2023లో జరిగిన ఎడిషన్ లో ఇండియా రన్నరప్ గా నిలిచింది.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలోనూ రోహిత్ శర్మ ఒక సంచలన రికార్డ్ క్రియేట్ చేశాడు. ఐపీఎల్ లో మొత్తం సిక్స్ టైమ్స్ టైటిల్ విన్నర్ గా నిలిచాడు. ఫస్ట్ 2009 లో డెక్కన్ చార్జర్స్ టీమ్ లో ప్లేయర్ గా టైటిల్ గెలవగా, ఆ తర్వాత ముంబై ఇండియన్స్ కు కెప్టెన్ గా మారి ఏకంగా ఐదు అద్భుతమైన ఐపీఎల్ ట్రోఫీలను (2013, 2015, 2017, 2019, 2020) అందించి లీగ్ హిస్టరీలోనే మోస్ట్ సక్సెస్ ఫుల్ కెప్టెన్ గా నిలిచాడు. ముంబై ఇండియన్స్ ను లీగ్ లోనే ఒక మోస్ట్ రెస్పెక్టెడ్ టీమ్ గా బిల్డ్ చేయడంలో రోహిత్ కీ రోల్ ప్లే చేశాడు. ఐపీఎల్లో కేవలం కెప్టెన్సీ లోనే కాకుండా బ్యాటింగ్ లోనూ రోహిత్ శర్మ ఒక ఎలైట్ రన్ స్కోరర్ గా నిలిచాడు. లీగ్ లో ఏకంగా 6,000 కంటే ఎక్కువ రన్స్ స్కోర్ చేయడంతో పాటు మల్టిపుల్ సెంచరీలు, హాఫ్ సెంచరీలు బాదాడు. లీగ్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఇండియన్ ప్లేయర్ గా రోహిత్ పేరిట ఒక క్రేజీ రికార్డ్ ఉంది. ఈ సాలిడ్ పర్ఫార్మెన్స్ ల వల్లే ఐపీఎల్ హిస్టరీలోనే ఒక అల్-టైమ్ గ్రేట్ స్టాల్వర్ట్ గా రోహిత్ శర్మ నిలిచాడు. ఏదేమైనా రిటైర్మెంట్ గురించి రోహిత్ నుంచి స్పష్టత రాకపోయినా, మూడో వన్డే తర్వాత ఈ విషయంపై క్లారిటీ వచ్చే అవకాశముంది. మరోవైపు రిటైర్మెంట్ వార్తతో హిట్ మ్యాన్ అభిమానులు ఉలిక్కి పడుతున్నారు. సోషల్ మీడియాలో రోహిత్ గురించి పోస్టులు పెడుతున్నారు. తన ఘనతల గురించి, ట్రేడ్ మార్క్ పుల్ షాట్ గురించి మాట్లాడుతున్నారు.



## చరిత్ర సృష్టించిన కీరన్ పొలార్డ్!

వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం కీరన్ పొలార్డ్ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో 1000 సిక్సర్లను పూర్తి చేసుకున్నాడు. తద్వారా ప్రపంచంలోనే ఈ ఘనతను అందుకున్న రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అగ్రరాజ్యం అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో ముంబై న్యూయార్క్‌కు సారథ్యం వహిస్తున్న పొలార్డ్.. వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన ఎలిమినేటర్-1 మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన పొలార్డ్.. 25 బంతుల్లోనే 250కి పైగా స్ట్రైక్‌రేట్‌తో 64 పరుగులు చేశాడు. ఇందులో 8 భారీ సిక్సర్లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు 1000 సిక్సర్ల మైలురాయికి 7 సిక్సర్ల దూరంలో ఉన్న పొలార్డ్.. ఈ మ్యాచ్‌లో 8 బాది ఈ అరుదైన ఫీట్ సాధించాడు. 39 ఏళ్ల ఏళ్ల వయసులో పొలార్డ్ ఈ ఫీట్ సాధించాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక సిక్సర్ల రికార్డ్ వెస్టిండీస్‌కే చెందిన యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ పేరిట ఉంది. అతను 463 మ్యాచ్‌ల్లో 1056 సిక్సర్లు కొట్టాడు. 745 మ్యాచ్‌లు ఆడిన పొలార్డ్.. గేల్ రికార్డ్‌ను అధిగమించడానికి ఇంకా 56 సిక్సర్లు కావాలి. ఈ జాబితాలో వెస్టిండీస్‌కే చెందిన ఆండ్రీ రస్సెల్ 792 సిక్సర్లతో మూడో స్థానంలో ఉన్నాడు. ఈ మ్యాచ్ కీరన్ పొలార్డ్ రాణించినా ముంబై న్యూయార్క్‌కు ఓటమి తప్పలేదు. ఆండ్రీస్ గౌస్ అద్భుత శతకంతో వాషింగ్టన్ ఫ్రీడమ్ 6 వికెట్ల తేడాతో ముంబై న్యూయార్క్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎంఐ న్యూయార్క్ నిర్ణీత 20 ఓవర్లలో 267 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. నికోలస్ పూరన్(33 బంతుల్లో 5 ఫోర్లు, 13 సిక్స్‌లతో 106) సెంచరీతో చెలరేగగా.. కీరన్ పోలార్డ్(25 బంతుల్లో ఫోర్, 8 సిక్స్‌లతో 64) హాఫ్ సెంచరీతో రాణించాడు. అనంతరం వాషింగ్టన్ ఫ్రీడమ్ 18.4 ఓవర్లలో 270 పరుగులు చేసి రికార్డ్ విజయాన్ని అందుకుంది. కెప్టెన్ స్టీవ్ స్మిత్(110ి), ఆండ్రిస్ గోస్(132) శతకాలతో చెలరేగాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అతిపెద్ద ఛేజింగ్ రికార్డ్‌ను సొంతం చేసుకుంది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో

# భారతీయ రైల్వేలు ప్రపంచలో వేగంగా అభివృద్ధి...

## - ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి"మంత్రి సత్య కుమార్"





**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని. రాష్ట్ర వైద్య,ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ అన్నారు ఆయన శుక్రవారం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునీకరించిన రాయనపాడు రైల్వే స్టేషన్‌ను దేశ ప్రజలకు అంకితం చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో వేగంగా అభివృద్ధి చెందుతూ,ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 1,337 రైల్వే స్టేషన్లను అభివృద్ధికి గుర్తించగా, ఆంధ్రప్రదేశ్‌లో 73 స్టేషన్లు ఆమోదం పొందాయని తెలిపారు.దేశవ్యాప్తంగా 75 ఆధునీకరించిన రైల్వే స్టేషన్లను జాతికి అంకితం చేయడం భారతీయ రైల్వేల ఆధునికీకరణలో మరో చారిత్రాత్మక ఘట్టమని మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు.2013--14లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రూ 826 కోట్లుగా ఉన్న రైల్వే బడ్జెట్ కేటాయింపులు, నేడు ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే రూ 10,200 కోట్లకు పెరగడం రాష్ట్ర అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు.ఆధునిక రైల్వే స్టేషన్లు, వందే భారత్ రైళ్లు,మెరుగైన రైల్వే కనెక్టివిటీతో అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ మరింత వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## రాంగ్ రూట్ ప్రమాదాలపై

# అవగాహన కలిగిస్తున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** రాంగ్ రూటులో ప్రయాణం చేస్తున్న వాహనదాలకు ప్రయాణం లో జరిగే ప్రమాదాలపై హైవే పెట్రోల్ సిబ్బంది ప్రతిరోజు ద్విచక్ర వాహనదారులకు ఆటో దారులకు అవగాహన కలిగిస్తున్నారు.అయినా కానీ ద్విచక్ర వాహనదారులు ఆటో వాహనదారులు రాంగ్ రూట్ లో ప్రయాణం క్రమం తప్పకుండా చేస్తూనే ఉన్నారు. దీనివలన అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.దొరవారిసత్రం మండల కేంద్రంలో జాతీయ రహదారి నెలబల్లి గ్రామం నుండి మొదలై తల్లంపాడు టోల్ ప్లాజా వరకు ఉంది,అనగా సుమారు 8 కిలోమీటర్లు జాతీయ రహదారి ఉంది. ఈ 8 కిలోమీటర్ల దూరంలోనే రాంగ్ రూటు ప్రయాణాలు ఎక్కువగా జరుగుతున్నాయి, నాయుడుపేట నుండి వేణుంభాకం గ్రామానికి వెళ్లాలంటే కలగుంట ఓవర్ బ్రిడ్జి నుండి రాంగ్ రూట్ సుమారు ఒక కిలోమీటర్ దూరం ప్రయాణం చేయాల్సి ఉంది. ద్విచక్ర వాహనాలు ఆటోలు ట్రాక్టర్లు మొదలకు వాహనాలన్నీ కూడా రాంగ్ రూట్ లో వెళ్లి పాలెంపాడు వేణుంభాకంకు వెళుతూ ఉంటారు, వీరికి హైవే సిబ్బంది అవగాహన కలిగిస్తూనే ఉంటారు,మరో ప్రక్క పోలీస్ శాఖ వారు కూడా అవగాహన కలిగించడం వాహనాలకు పెనాల్టీ కూడా వేస్తూ ఉంటారు అయినా గాని రాంగ్ రూటు రాక మానరు,ఇదే విధంగా వేణుంభాకం పాలెంపాడు గ్రామస్తులు దొరవారిసత్రం కు ప్రభుత్వ కార్యాలయాలకు రావాలన్న ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలన్న సుమారు రెండు కిలోమీటర్ల దూరం రాంగ్ రూటులోనే రావాల్సి ఉంది.

ఈ రాంగ్ రూటులో వచ్చే సమయంలో ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకుని ఉన్నాయి,దొరవారిసత్రం నుండి కుప్పారెడ్డిపాలెం గ్రామానికి పోవాలన్న రాంగ్ రూట్ ప్రయాణం తప్పడం లేదు.రాంగ్ రూటు ప్రయాణాలు చేసి ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాలిలోకి కలిసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి,ఇలాంటివన్నీ కూడా రాంగ్ రూట్లో ప్రయాణం చేసే వారికి హైవే పెట్రోలింగ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది అవగాహన కలిగిస్తూ చర్యలు తీసుకుంటున్న రాంగ్ రూట్ ప్రయాణాలు తప్పడం లేదు ప్రమాదాలు చెప్పడం లేదు.ఈ రాంగ్ రూట్ ప్రమాదాలు అరికట్టాలంటే హైవే అధికారులు పరిశీలించి హైవే పక్కన ఉన్న గ్రామాలకు ప్రజలు వెళ్లాలంటే క్రాస్ రోడ్ డివైడర్లు ఏర్పాటు చేస్తే,అనగా గ్రామాలకు వెళ్లేటప్పుడు క్రాస్ చేసే సమయంలో హైవేపై ఉన్న డివైడర్లు తొలగించి ద్విచక్ర వాహనాలు ఆటోలు ట్రాక్టర్లు రాంగ్ రూట్లో రాకుండా ఆ గ్రామాలకు నేరుగా డివైడర్లు తొలగిస్తే రాంగ్ రూట్ రాకుండా నేరుగా గ్రామాలకు వెళ్ళవచ్చని ఆయా గ్రామస్తులు తెలుపుతున్నారు.

ఇలాంటి పనులు చేయకుండా రాంగ్ రూటు ప్రమాదాలపై అవగాహన కలిగిస్తే వాహనదారులు విన్న మరలా యధాతధిగా రాంగ్ రూట్లో ప్రయాణం చేస్తూనే ఉంటారు, సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టి రాంగ్ రూట్ ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలో పరిశీలించి చర్యలు చేపట్టాలని జాతీయ రహదారి అధికారులకు సంబంధిత అధికారులకు హైవే పక్కన ఉన్న గ్రామాల వారు రాంగ్ రూట్లో ప్రయాణం చేసేవారు కోరుతున్నారు.

## సాధారణ ప్రసవాలా పై అవగాహణ కల్పించాలి

### -మంత్రి సత్య కుమార్



**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :** అమరావతి రాష్ట్ర వైద్య, ఆరోగ్య ఽ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సచివాలయంలో ఆరోగ్య,వైద్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన అన్ని విభాగాధిపతులతో ( హెచ్ఓ డియస్) కలిసి రాష్ట్రంలో సిజేరియన్ ప్రసవాల నియంత్రణ,సాధారణ ప్రసవాల ప్రోత్సాహం,సి - సేఫ్ కార్యక్రమం,మిడ్‌వైఫరీ సేవల విస్తరణ,అలాగే రేడియాలజీ నిర్ధారణ సేవలపై సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో ప్రస్తుతం సిజేరియన్ ప్రసవాల శాతం55.15%గా ఉన్న నేపథ్యంలో,వైద్య అవసరం ఉన్నప్పుడే సిజేరియన్ నిర్వహించేలా సి-సేఫ్ ఫేస్ ××,సెకండ్ ఒపీనియన్ , రాబ్సన్ క్లాసిఫికేషన్,క్లినికల్ ఆడిట్స్ అమలును మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే 15 అధిక ప్రసవాలున్న ఆసుపత్రుల్లో 120 మంది మిడ్‌వైఫ్‌లు,6 శిక్షణా కేంద్రాల్లో 113 మంది ఎన్‌పిఎంట్రైనీల సేవల పురోగతిని సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న 33 సీటీ స్కాన్,21 ఎంఆర్ఐ 243 ఎక్స్ రేయ్ టెలి-రిపోర్టింగ్ కేంద్రాల పనితీరును సమీక్షిస్తూ,రేడియాలజీ సేవలను డిజిటల్ అపాయింట్‌మెంట్ విధానంలో మరింత పారదర్శకంగా,సకాలంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.విహెచ్ఎన్ డి లు,విహెచ్ ఎస్ ఎన్ సి లు,నూర హెల్త్ కేర్ కంపెనీన్ ప్రోగ్రాము ద్వారా సాధారణ ప్రసవాలపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు,ప్రజలకు వేగవంతమైన,నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు.

## విద్యార్థుల భోజన సరఫరాలో నాణ్యత లు పాటించాలి.."తాసిల్దార్ రాజేంద్ర"

**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరఫరా చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి నాణ్యత లోపాలు లేకుండా రుచికరంగా వండి వడ్డించాలని తాసిల్దార్ రాజేంద్ర ఆదేశించారు. ఆయన శుక్రవారం దొరవారిసత్రం మండల పరిధిలోని పూలతోట ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేపట్టారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ భోజన పదార్థాలను రుచి చూసి పరిశీలించారు.నిరుపేద విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు,శారీరక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ఆహార పదార్థాల్లో నాణ్యత లోపాలు లేకుండా,ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం సరఫరా చేయాలని ఇంప్లిమెంట్ ఏజెన్సీ కి సూచించారు.బడిలో పిల్లలు కూడా మన పిల్లలుగా భావించి రుచికరంగా వంటలు తయారు చేసి సరఫరా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని వంటశాల, పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు. పరిశుభ్రమైన త్రాగునీరును సరఫరా చేయాలని ప్రధానో పాధ్యాయులకు సూచించారు. విద్యా బోధన పై కూడా హెచ్ఎం తో చర్చించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేంద్ర,మండల సర్వేయర్ నాగరాజు,ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మెనూ ప్రకారమే ఆహార పదార్థాలు తయారు చేయాలి: “ఎంఈఓ కృష్ణయ్య



**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :** ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు వంటలు తయారు చేసి వడ్డించేలా చూడాలని ఎంఈఓ కృష్ణయ్య హెచ్ఎం కు సూచించారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని మావిళ్ళపాడు ఫౌండేషన్ పాఠశాలను తనిఖీ చేశారు.విద్యార్థులతో కూడా ముచ్చటించి,వారి విద్యాభ్యాసం స్థాయిని పరిశీలించారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లో విద్యార్థులకు సరఫరా చేసే భోజనాన్ని విద్యార్థులతో కలిసి నాణ్యతను పరిశీలించారు.ప్రతిరోజు ఆహార పదార్థాల రుచి,నాణ్యత ను పరిశీలించాలని హెచ్ఎం కు తెలియజేశారు.అనంతరం ఆ గ్రామంలోనే మానసిక,శారీరక వికలాంగులకు ఏర్పాటుచేసిన భవిత పాఠశాలను పరిశీలించారు. వారికి అందిస్తున్న విద్యా బోధనపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం,భవిత సెంటర్ ఇన్స్పెక్టర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం



**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :** దొరవారిసత్రం ఎంజెపి గురుకులంలో శుక్రవారం ప్రిన్సిపాల్ తిరుపతయ్య ఆధ్వర్యంలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవ వేడుకను నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతికత,నైపుణ్యం వంటి విషయాలను గుర్తించేందుకు విద్యార్థులకు డ్రాయింగ్,క్విజ్,రోల్ ప్లే వంటి అంశాలపై పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతయ్య,శిక్షకులు అమల,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నేడే ప్రజ సమస్యల పరిష్కార వేదిక



**బేతంచర్ల -సూర్య వాస్తవం :** డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకు బేతంచెర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రజల నుండి ఫిర్యాదుల ( గ్రీవెన్స్ ) స్వీకరణ కార్యక్రమం నిర్వహించుచున్నారు .మండల ప్రజలకి ఏమైనా సమస్యలు ఉంటే ప్రజాదర్బార్లో ఇవ్వవలసిందిగా పత్రిక ప్రకటన ఎమ్మెల్యే తెలియజేశారు.అనంతరం 11:30 నిమిషాలకు మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ప్లాంట్ ఎంఆర్ఎఫ్ ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి పాల్గొనున్నారు. ఈ కార్యక్రమానికి బేతంచెర్ల ప్రజలు ,పాత్రికేయ మిత్రులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## విద్యార్థులు “సేవా భావాన్ని” అలవర్చుకోవాలి!

### -ప్రధానోపాధ్యాయులు వన్నూరప్ప




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** విద్యార్థులు తప్పనిసరిగా చిన్నప్పటి నుండే సేవాభావాన్ని అలవర్చుకోవాలని ఎంపిపి ఆదిఆంధ్ర స్కూల్ ప్రధానోపాధ్యాయులు వన్నూరప్ప, యువ స్పందన సొసైటీ ఉపాధ్యక్షుడు లక్ష్మన్న తెలిపారు. శుక్రవారం పత్తికొండ పట్టణంలోని ఎంపీపీ ఆది ఆంధ్ర స్కూల్ నందు చందోలి గ్రామానికి చెందిన రవి శేఖర్ రెడ్డి కుమార్తె బీటెక్ చదువుతున్న వైష్ణవి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు సేవాభావాన్ని అలవర్చుకోవాలని, అందువల్ల సమాజానికి మంచి సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో బాగా చదువుకుని ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆకాంక్షించారు ఆకాంక్షించారు. అనంతరం బీటెక్ విద్యార్థిని వైష్ణవి మాట్లాడుతూ... పత్తికొండ యువ స్పందన సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతుగా నోట్ బుక్స్, పెన్నులు విద్యార్థులకు అందజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, చందోలి రవిశేఖర్ రెడ్డి, బీటెక్ విద్యార్థిని వైష్ణవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాయల్పాడు, గుర్రంకొండ పోలీస్ స్టేషన్లను ఎస్పీ తో కలిసి సందర్శించిన డీఐజీ



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:** కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ మదనపల్లిలోని జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించారు అనంతరం ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ తో కలిసి శుక్రవారం వాయల్పాడు, గుర్రంకొండ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించి సత్వర న్యాయం అందించాలని సిబ్బందికి సూచించారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళా భద్రత, సీసీ కెమెరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు, ట్రాఫిక్ చలాన్లను వేగంగా పరిష్కరించాలని, పోలీసు స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డీఎస్పీ కృష్ణమోహన్, సీఐ రాఘవరెడ్డి, ఎస్ఐలు తిప్పేస్వామి, రవీంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )